

ప్రజావీక్షణం
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV
ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :335 30 శుక్రవారం అక్టోబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari



చంద్రబాబు విజ్ఞప్తికి వెంటనే
స్పందించిన తెలంగాణ ప్రభుత్వం

- అర్ణబ్ తుపానుతో దెబ్బతిన్న ఏపీకి అండగా నిలిచిన తెలంగాణ
- సీఎం చంద్రబాబు విజ్ఞప్తికి రేవంత్ సర్కార్ సానుకూల స్పందన
- విద్యుత్ పునరుద్ధరణ పనులకు 500 మంది సిబ్బంది తరలింపు
- తుపాను కారణంగా 16 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు ధ్వంసం
- విపత్కర సమయంలో తెలుగు రాష్ట్రాల మధ్య అరుదైన స్నేహబంధం

అర్ణబ్ తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. తుపాను ధాటికి దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు సహకారం అందించాలన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి పట్ల రేవంత్ రెడ్డి సర్కారు వెంటనే స్పందించింది. ఈ మేరకు ఏపీకి ప్రత్యేక బృందాలను పంపింది.అర్ణబ్ తుపాను ప్రభావంతో అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం సహా పలు ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం, సుమారు 16,000లకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో వందలాది గ్రామాల్లో అంధకారం నెలకొంది.ఈ నేపథ్యంలో, విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో ఫోన్‌లో మాట్లాడి సహాయం కోరారు.

మిగతా 2 లో

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్..
తెలంగాణ సర్కార్‌పై తీవ్ర విమర్శలు!



-కరవు పరిస్థితులను చంద్రబాబు -గొప్పగా నిర్వహించారన్న కేటీఆర్

అక్కడ లేని కరవు తెలంగాణలో - ఎందుకుందని ప్రభుత్వంపై విమర్శ

కొండా సురేఖ ఏం చెప్పారో పూర్తిగా చూడలేదని వెల్లడి

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు కురిపించారు. తెలంగాణలో కరవు పరిస్థితులపై స్పందిస్తూ, పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన ప్రశంసించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ కంటే ఏపీలో ఎక్కువ కరవు ఉన్నప్పటికీ, చంద్రబాబు పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించారని కేటీఆర్ అన్నారు. పక్క రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటకలో లేని కరవు తెలంగాణలోనే ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది '30 శాతం కమీషన్ సర్కార్' అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని కూడా తెలిపారు.



బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం..
తీరం వైపు మరో ముప్పు

'అర్ణబ్' తుపాను సృష్టించిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం ఇంకా కోలుకోకముందే మరో ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో కొత్తగా ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి రాష్ట్రం వైపు కదిలే అవకాశం ఉండటంతో తీర ప్రాంత ప్రజలు, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన తాజా సమాచారం ప్రకారం, దక్షిణ అండమాన్ సముద్రం పరిసర ప్రాంతాల్లో ఒక అల్పపీడనం ఏర్పడింది. ఇది రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా పయనిస్తూ తీవ్ర అల్పపీడనంగా బలపడనుంది.

మిగతా 2 లో

- అర్ణబ్ తుపాను ప్రభావం నుంచి కోలుకోకముందే మరో ముప్పు
- దక్షిణ అండమాన్ సముద్రంలో కొత్త అల్పపీడనం
- రానున్న 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం
- నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్రలో భారీ వర్షాలు
- కొత్త హెచ్చరికతో రైతులు, తీరప్రాంత ప్రజల్లో ఆందోళన

సారీ.. కేటీఆర్



- నేను అప్పుడు అలా మాట్లాడాల్సింది కాదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పిన కొండా సురేఖ
- గతంలో చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటన
- రేవంత్ రెడ్డి క్యాబినెట్ నుంచి తొలగించిన తర్వాత ఈ పరిణామం
- కొండా దంపతులు తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలకు బలం

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు కొండా సురేఖ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పారు. గతంలో ఆయనపై చేసిన వ్యక్తిగత, నిరాధారమైన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఈ పరిణామంతో ఆమె తిరిగి బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలు జోరందుకున్నాయి.అప్పట్లో ప్రతిపక్షంపై చేసిన రాజకీయ విమర్శల్లో భాగంగానే ఆ వ్యాఖ్యలు చేశానని, కేటీఆర్‌ను గానీ, ఆయన కుటుంబ సభ్యులను గానీ ఉద్దేశపూర్వకంగా కించపరిచే ఉద్దేశం తనకు లేదని సురేఖ తన పోస్టులో స్పష్టం చేశారు.

మిగతా 2 లో

కూటమి ప్రభుత్వానికి
ఓటమి భయం పట్టుకుంది:

-నగరి ఛైర్మన్ పీఠాన్ని కుట్రతో ఏకగ్రీవం చేసుకున్నారన్న రోజా

-ఛైర్మన్ ఏకగ్రీవంపై హైకోర్టులో పిటిషన్ వేశామని వెల్లడి

-టీడీపీకి తొత్తుగా మున్సిపల్ కమిషనర్ వ్యవహరించారని ఆరోపణ



కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే వారు కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రంగా విమర్శించారు. నగరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె బైక్ ర్యాలీ, ఓపెన్ టాప్ వాహన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ అధికార కూటమిపై విరుచుకుపడ్డారు."నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే పోటీ చేసి గెలవాలి కానీ, వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారు. నగరి మున్సిపల్ ఛైర్మన్ పదవిని కుట్రపూరితంగా ఏకగ్రీవం చేసుకున్నారు" అని రోజా ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్ టీడీపీకి తొత్తుగా వ్యవహరిస్తూ, సీఎం కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలతో ఈ ఏకగ్రీవానికి సహకరించారని ఆమె ఆరోపించారు. స్క్రూటినీలో ఆమోదం పొందిన తమ అభ్యర్థి నామినేషన్‌ను తర్వాత ఎలా తిరస్కరిస్తారని ప్రశ్నించారు.

స్టాక్ మార్కెట్లోకి జియో సంచలనం...



02

ప్రపంచంలోనే ఆరో అతిపెద్ద టెల్కోగా అవతరణ!



02

గూగుల్ కొత్త 'ఏఐ'పై సుందర్ పిచాయ్ పోస్టు..
ఎలాన్ మస్క్ స్పందన

-గూగుల్ కొత్త ఏఐ మోడల్ 'జెమిని 4 కార్టన్'పై ఎలాన్ మస్క్ ప్రశంస

-సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ లోపాల పరిష్కారమే లక్ష్యంగా రూపకల్పన

-శక్తివంతమైన టూల్ కావడంతో దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పరిమిత విడుదల



భారత్‌ను తీవ్రంగా దెబ్బకొట్టనున్న ఎల్‌నినో..
మార్చి నాటికి 55 వేల మరణాలు..!

భారతదేశాన్ని ఎల్‌నినో తీవ్రంగా దెబ్బకొట్టనుందా..? ఎల్‌నినో కారణంగా పెరుగుతున్న అసాధారణ ఉష్ణోగ్రతలు రాబోయే నెలల్లో ప్రాణనష్టాన్ని పెంచనున్నాయా..? తాజా పరిశోధన ఆధారిత అంచనాలు ఈ ప్రశ్నలకు ఔననే సమాధానం ఇస్తున్నాయి. అమెరికా లోని షికాగో విశ్వవిద్యాలయానికి చెందిన క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్ రూపొందించిన న్యూ ట్రాకర్ ప్రకారం.. 2026 అక్టోబర్ నుంచి 2027 మార్చి నాటికి భారత్‌లో అధిక వేడి కారణంగా సాధారణస్థాయికి మించి సుమారుగా 55 వేల మరణాలు సంభవించే అవకాశం ఉన్నది. ఆ మరణాల్లో ఎక్కువ భాగం మార్చి నెలలోనే నమోదయ్యే ప్రమాదం ఉందని న్యూ ట్రాకర్ అంచనా వేసింది.ఇది వాతావరణ సమాచారం, ఉష్ణోగ్రతల అంచనాలు, గతంలో అధిక ఉష్ణోగ్రతలకు సంబంధించిన మరణాల మధ్య ఉన్న సంబంధాల ఆధారంగా రూపొందించిన నమూనా అంచనా మాత్రమే. వాస్తవంగా ఎంతమంది మరణిస్తారో ఈ అంచనా కచ్చితంగా వెల్లడించడం లేదు.కాగా, ఎల్‌నినో అంటే పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడంవల్ల సంభవించే ఓ పరిణామం.


మిగతా 2 లో

రామ్‌లీలా మైదానానికి తరలిరండి..
విద్యార్థులకు రాహుల్ గాంధీ విజ్ఞప్తి

-ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన కార్యక్రమం కాదని స్పష్టం

-భయపడకుండా విద్యార్థులు తరలిరావాలని ప్రత్యేక విజ్ఞప్తి

-పోలీసులకు, లాఠీలకు భయపడొద్దని యువతకు ధైర్యం చెప్పిన రాహుల్



కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ దేశ ప్రజలకు కీలక పిలుపునిచ్చారు. నవంబర్ 1న న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న 'చలో ఢిల్లీ రామ్‌లీలా మార్చ్'కు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. మిగతా 2లో...

ప్రజావీక్షణం
దినపత్రిక

నేను అప్పుడు అలా మాట్లాడాల్సింది కాదు.. కేటీఆర్‌కు సారీ చెప్పిన కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి

ఆ వ్యాఖ్యలను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన క్యాబినెట్ నుంచి కొండా సురేఖను తొలగించిన కొన్ని రోజులకే ఈ పరిణామం జరగడం గమనార్హం. సరైన వివరణ ఇవ్వకుండా తనను మంత్రి పదవి నుంచి తొలగించడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ మహిళను కావడం వల్లే తనను తప్పించారా అని కూడా ప్రశ్నించారు.ఈ నేపథ్యంలో కొండా సురేఖ, ఆమె భర్త మురళి కాంగ్రెస్‌ను వీడి తిరిగి సొంత గూటికి (బీఆర్ఎస్) చేరవచ్చని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. కేటీఆర్‌తో ఉన్న పాత విభేదాలను పరిష్కరించుకుని, పార్టీలో చేరేందుకు మార్గం సుగమం చేసుకోవడంలో భాగంగానే ఈ క్షమాపణ చెప్పారని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఈ పరిణామంపై బీఆర్ఎస్ నాయకత్వం నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు.

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్.. తెలంగాణ సర్కార్‌పై తీవ్ర విమర్శలు!

మొదటిపేజీ తరువాయి

ఇదే సమయంలో, గతంలో తనపై చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పడంపై కేటీఆర్ స్పందించారు. 'నిజం నిలకడ మీద తేలుతుంది' అని వ్యాఖ్యానించారు. కొండా సురేఖ ఏం చెప్పారో ఇంకా పూర్తిగా చూడలేదని, ఆ వివరాలు చూశాక లీగల్ టీమ్‌తో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇటీవల ఒక పత్రిక కూడా క్షమాపణ చెప్పిందని గుర్తుచేశారు. ముమ్మందు తనపై ఫార్ములా-ఈ రేస్, విద్యుత్ కుంభకోణం వంటి తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని ఆయన అన్నారు.కాగా, అంతకుముందు మంత్రి కొండా సురేఖ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అప్పటి రాజకీయ పరిస్థితుల్లో భాగంగా, ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని, కేటీఆర్‌ను వ్యక్తిగతంగా బాధపెట్టే ఉద్దేశం తనకు లేదని ఆమె స్పష్టం చేశారు.

బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం.. తీరం వైపు మరో ముప్పు

మొదటిపేజీ తరువాయి

ఆ తర్వాత మరో 24 గంటల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా కేంద్రీకృతమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ వాతావరణ వ్యవస్థ మరింత బలపడి ఆంధ్రప్రదేశ్ తీరం వైపు పయనించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో నవంబర్ 2, 3 తేదీల్లో ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.ఇప్పటికే 'అర్నబ్' తుపాను కారణంగా పంట నష్టం, ఆస్తి నష్టంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న కోస్తా జిల్లాల ప్రజలను ఈ కొత్త హెచ్చరిక మరింత ఆందోళనకు గురిచేస్తోంది. రానున్న రోజుల్లో దీని తీవ్రత, కదలికలపై మరింత స్పష్టత వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది: రోజా

మొదటిపేజీ తరువాయి

ఈ ఏకగ్రీవాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశామని, తమకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని రోజా స్పష్టం చేశారు. గత రెండున్నరేళ్లుగా నగరిలో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని, వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల్లో సైకిల్‌ను తుక్కు తుక్కుగా ఓడించి, కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.

రామ్‌లీలా మైదానానికి తరలిరండి..

విద్యార్థులకు రాహుల్ గాంధీ విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. దేశ ఆత్మను, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడేందుకే ఈ ఉద్యమమని, ఓట్ల దొంగతనాన్ని అడ్డుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ఏ ఒక్క రాజకీయ పార్టీకి మాత్రమే పరిమితం కాదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఎన్నికల కమిషన్ వైఖరితో విభేదించే ప్రతి ఒక్కరూ, ప్రజాస్వామ్యాన్ని కాంక్షించే పౌరులందరూ ఈ మార్చ్‌లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు."మీ భావ ప్రకటనా స్వేచ్ఛ, ఆలోచనలు, జీవన విధానంపై దాడి జరుగుతోందని మీరు భావిస్తే, ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా ఈ మార్చ్‌కు తరలిరండి. పోలీసులకు, లాఠీలకు భయపడవద్దు. బీజేపీ ప్రభుత్వం అణచివేత చర్యలకు పాల్పడే సాహసం చేయదు" అని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. దేశవ్యాప్తంగా వేలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొని, దీనిని విజయవంతం చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

స్టాక్ మార్కెట్లో జియో సంచలనం...

ప్రపంచంలోనే ఆరో అతిపెద్ద టెల్కోగా అవతరణ!

-స్టాక్ మార్కెట్లో అరంగేట్రంతోనే రికార్డు సృష్టించిన సంస్థ

-రూ. 12.5 లక్షల కోట్ల విలువతో ఆసియాలో రెండో స్థానం

-దేశంలోనే అతిపెద్ద ఐపీవోగా నిలిచిన జియో ప్లాట్‌ఫామ్స్

-భారత్‌లో రిలయన్స్ తర్వాత రెండో అత్యంత విలువైన కంపెనీగా గుర్తింపు

రిలయన్స్ ఇండస్ట్రీస్ డిజిటల్ విభాగమైన జియో ప్లాట్‌ఫామ్స్ స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టిన తొలిరోజే సంచలనం సృష్టించింది. అక్టోబర్ 28న జరిగిన భారీ లిస్టింగ్ అనంతరం, ప్రపంచంలోనే ఆరో అత్యంత విలువైన లిస్టెడ్ టెలికాం కంపెనీగా అవతరించింది. సుమారు 131 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 12.5 లక్షల కోట్ల) మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ఈ ఘనత సాధించింది. ఆసియాలో చైనా మొబైల్ తర్వాత రెండో అతిపెద్ద టెల్కోగా కూడా జియో నిలిచింది.ప్రపంచ టెలికాం కంపెనీల జాబితాలో చైనా మొబైల్ సుమారు 221 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత వెరిజాన్ (182 బిలియన్ డాలర్లు), టీ-మొబైల్ యూఎస్ (157 బిలియన్ డాలర్లు), ఏటీ అండ్ టీ (141 బిలియన్ డాలర్లు), డాయిష్ టెలికాం (135 బిలియన్ డాలర్లు) వరుసగా ఉన్నాయి. జియో ప్లాట్‌ఫామ్స్ ఈ జాబితాలో ఆరో స్థానంలో నిలిచి, భారతీ ఎయిర్‌టెల్‌ను వెనక్కి నెట్టింది.దేశంలోనే అతిపెద్ద ఐపీఓగా రికార్డు సృష్టించిన జియో ప్లాట్‌ఫామ్స్‌కు ఇన్వెస్టర్ల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. రూ. 1,119 ఇష్యూ ధరకు బదులుగా, లిస్టింగ్ రోజున ఏకంగా రూ. 1,358 వద్ద షేర్లు ట్రేడింగ్ ప్రారంభించాయి. ఇది ఇష్యూ ధర కంటే 21.36 శాతం అధికం. ట్రేడింగ్ ముగిసే సమయానికి షేరు విలువ సుమారు 26-27 శాతం లాభపడింది. ఈ ఐపీవో ద్వారా కంపెనీ రూ. 30,213 కోట్లు సమీకరించగా, 22 రెట్లకు పైగా సబ్‌స్క్రయిబ్ అయింది.ఈ విజయవంతమైన లిస్టింగ్‌తో, జియో ప్లాట్‌ఫామ్స్ భారత్‌లో మాతృసంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ తర్వాత రెండవ అత్యంత విలువైన లిస్టెడ్ కంపెనీగా నిలిచింది. ఈ పరిణామం రిలయన్స్ గ్రూప్ మొత్తం మార్కెట్ విలువను మరింత పెంచింది.

భారత్‌ను తీవ్రంగా దెబ్బకొట్టనున్న ఎల్‌నినో..

మార్చి నాటికి 55 వేల మరణాలు..!



దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశ, వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు వస్తాయి. ఈసారి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు.ప్రపంచ వాతావరణ సంస్థ కూడా ఈ ఏడాది ఎల్‌నినో బలంగా ఉందని, డిసెంబర్‌లో గరిష్ఠస్థాయికి చేరే అవకాశం ఉందని హెచ్చరించింది. దీని ప్రభావాలు 2027 ప్రారంభం వరకు కొనసాగవచ్చని అంచనా వేసింది. న్యూ ట్రాకర్ అంచనాల ప్రకారం.. అక్టోబర్ నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారు 3.73 లక్షల మరణాలు సంభవించే అవకాశం ఉంది. ఈ ఆరు నెలల కాలంలో నైజీరియాలో 56 వేల మరణాలు, భారత్‌లో 55 వేల మరణాలు సంభవించవచ్చని అంచనా. ఇండోనేషియాలో 29 వేలు, బ్రెజిల్‌లో 19 వేల మరణాలు సంభవించే ప్రమాదం ఉందని న్యూ ట్రాకర్ పేర్కొన్నది.అయితే ఈ న్యూ ట్రాకర్ అంచనాలు మరణాలు తప్పనిసరిగా సంభవిస్తాయని చెప్పడంలేదు. ముందస్తు హెచ్చరికలు, తాగునీటి సదుపాయాలు, చల్లదనం కల్పించే కేంద్రాలు, బయట పనిచేసే కార్మికులకు రక్షణ, ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ద్వారా ఈ ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు సూచిస్తున్నారు.

గూగుల్ కొత్త 'ఏఐ'పై సుందర్ పిచాయ్ పోస్టు..

ఎలాన్ మస్క్ స్పందన

మొదటిపేజీ తరువాయి

టెక్ దిగ్గజం గూగుల్ తన సరికొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) మోడల్‌ను ఆవిష్కరించింది. 'జెమిని 4 కార్బన్' పేరుతో విడుదలైన ఈ మోడల్‌కు, అనూహ్యంగా ప్రత్యర్థి సంస్థ అధినేత ఎలాన్ మస్క్ నుంచి ప్రశంసలు లభించడం టెక్ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఎక్స్ వేదికగా జెమిని 4 కార్బన్ గురించి పోస్ట్ చేయగా, దానికి ఎలాన్ మస్క్ 'ఇంప్రెసివ్' (అద్భుతం) అంటూ ఒక్క మాటలో స్పందించారు. దీనికి సుందర్ పిచాయ్ 'నమస్కారం' ఎమోజీతో బదులిచ్చారు. గతంలో గూగుల్ ఆర్థిక ఫలితాలపై కూడా మస్క్ ఇదే విధంగా స్పందించడం గమనార్హం.ఏమిటీ జెమిని 4 కార్బన్?
సైబర్ సెక్యూరిటీ రక్షణ, సంక్లిష్టమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ పనుల కోసం జెమిని 4 కార్బన్‌ను ప్రత్యేకంగా రూపొందించినట్లు గూగుల్ తెలిపింది. ఇది సాఫ్ట్‌వేర్‌లోని లోపాలను గుర్తించడం, వాటిని హ్యాకర్లు ఎలా వాడుకోగలరో పరీక్షించడం, ఆ లోపాలను సరిచేసేందుకు పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. అంతర్గత బెంచ్‌మార్క్‌లలో, ఇది తన పాత వెర్షన్ కంటే రెట్టింపు స్థాయిలో సురక్షితమైన కోడ్‌ను రూపొందించిందని కంపెనీ పేర్కొంది.పరిమితంగానే విడుదల ఈ శక్తివంతమైన టూల్ దుర్వినియోగం కాకుండా ఉండేందుకు గూగుల్ ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. అందుకే తొలుత 'ఫెయిర్‌విండ్ ప్రోగ్రామ్' కింద ఎంపిక చేసిన కొంతమంది సైబర్ సెక్యూరిటీ నిపుణులకు మాత్రమే దీన్ని అందుబాటులోకి తెచ్చింది. భద్రతా ప్రమాణాలను మరింతగా పరీక్షించి, మెరుగుపరిచిన తర్వాతే దీన్ని విస్తృతంగా విడుదల చేయనుంది. రెండు వారాల క్రితమే జెమిని 4 ఆర్గాన్‌ను విడుదల చేసిన గూగుల్, ఇంత తక్కువ సమయంలో మరో కొత్త మోడల్‌ను తీసుకురావడం ఏఐ రంగంలో తీవ్రమైన పోటీని సూచిస్తోంది.

తాడేపల్లిగూడెం పట్టణంలో మూడు పోలింగ్ స్టేషన్లలో మార్పులు

తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ

తాడేపల్లిగూడెం, అక్టోబరు 29 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పురపాలక సంఘ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రచురించామని మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు గురువారం తెలిపారు. జాబితాలో మూడు పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మార్పులు చేశామని చెప్పారు. మార్పులు చేసిన కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి.టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 29/1, 29/2 పోలింగ్ కేంద్రాలను ఏపీ ఎస్ఎస్ఎస్ఆర్ పాఠశాలకు మార్చామని తెలిపారు. ఏపీఎస్ఎస్-ఎస్ఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 31/1, 31/2 పోలింగ్ కేంద్రాలనుసుబ్బారావుపేట ఉన్నత పాఠశాలకు, 3/2 పోలింగ్ కేంద్రాన్ని పదో వార్డు సచివాలయం నుంచి ఈలీ ఆంజనేయులు సంజీవ్‌నగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మార్చామని తెలిపారు. ఈ తుది పోలింగ్ కేంద్రాల జాబితాను పురపాలక సంఘ కార్యాలయంలో ప్రదర్శించినట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ డి. భవానీబాబు, మున్సిపల్ మేనేజర్ పి. ప్రసాదరావు, టౌన్ ప్లానింగ్ అధికారి వి. జగదీశ్వరరావు, స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు మేనేజర్ ఎం. నాగరాజు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.



చంద్రబాబు విజ్ఞప్తికి వెంటనే స్పందించిన తెలంగాణ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి



ఏపీ సీఎం చంద్రబాబు విజ్ఞప్తిపై భట్టి విక్రమార్క వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించారు. ఆయన సానుకూలంగా స్పందించడంతో అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 500 మంది సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలను ఏపీకి పంపేందుకు ఏర్పాట్లు చేశారు. టీజీఎస్పీడీసీఎల్ నేతృత్వంలోని ఈ బృందాలు ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కు బయలుదేరి, కూలిపోయిన స్తంభాలు, తెగిపడిన తీగల మరమ్మతు పనుల్లో పాల్గొంటున్నాయి.ప్రస్తుతం ఏపీలో 1,700 మంది స్థానిక సిబ్బంది పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమవ్వగా, మరో 500 మందిని ఇతర డిస్కంల నుంచి రప్పిస్తున్నారు. వీరికి తోడుగా తెలంగాణ సిబ్బంది కూడా చేరడంతో పనులు వేగవంతమయ్యాయి. వీలైనంత త్వరగా, వీలైతే 24 గంటల్లోనే విద్యుత్ సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావడమే లక్ష్యంగా ఇరు రాష్ట్రాల సిబ్బంది కలిసికట్టుగా పనిచేస్తున్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
30 శుక్రవారం అక్టోబర్ 2026
3
www.prajaveekshanam.in


కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత తోనే కరువు.. ఎండిపోయిన పంటలను పరిశీలించడం తప్ప?

మాజీ ఎమ్మెల్యే ఆలను విమర్శించే స్థాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు..

దేవరకద్ర అక్టోబర్ 29 ప్రజా వీక్షణం

కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థంతోనే రాష్ట్రంలో కరువు పరిస్థితి ఏర్పడిందని ఏలి ని నొ ప్రభావంతో వర్షాలు లేకపోవడం వల్ల రైతులు వేసుకున్న పంటలు పూర్తిగా ఎండిపోయాయని మండల బారాస నాయకులు అన్నారు. గురువారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఒక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వర్షాలు లేక వరి పంటలు ఎండిపోవడంతో ఈ విషయం తెలుసుకున్న స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, డోకూర్ గ్రామంలో పర్యటించి ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. దీని గాను దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు అంజల్ రెడ్డి ఆయనతో పాటు మరికొందరు నాయకులు మాజీ ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి వారికి లేదని వారు అన్నారు. ఎండిపోయిన పంటలను పరిశీలించడం ఇది తప్ప అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం





అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా కూడా ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన హామీలను నిర్వచికపోవడంలో పూర్తిగా విఫలం అయిందని వారు ఆరోపించారు. సాక్షాత్తు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు వరి పంటలు వేసుకోవద్దని చెప్పడం చాలా విడ్డూరంగా ఉన్నదని వారు ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం హయంలోనే రైతులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించడం జరిగిందని వారు తెలిపారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టులో నీరు ఉన్నా కూడా రైతుల పంటల కోసం నీటిని వదలకపోవడం విచిత్రంగా ఉన్నది అని వారు అన్నారు. ఇసుక రవాణా పేరుతో అధికార పార్టీ నాయకులు జేబులు నింపుతున్నారని వారు ఆరోపించారు. రైతులకు ఇప్పటివరకు రైతుబంధు వేయలేదని వారన్నారు. మున్సిపాలిటీ అయి కూడా ఇప్పటివరకు సర్వసభ్య సమావేశాలు నిర్వహించకపోవడం విడ్డూరంగా ఉన్నది అని అధికార పార్టీలో ఉన్న కౌన్సిలర్ కూడా ఎవరికి వారే అన్న తీరులో ఉన్నారని వారు అన్నారు. దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలని ఆలోచన స్థానిక ఎమ్మెల్యే కు అసలు పట్టదని వారు అన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు కళ్ళు తెరుచుకొని అభివృద్ధిపై నిఘా పెట్టాలని అనవసరంగా నూరుపారేసుకొని మాజీ ఎమ్మెల్యే ను విమర్శించడం మంచి పద్ధతి కాదని వారు అన్నారు. ఒకవేళ వారు అలా చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని వారు అన్నారు.ఈ సమావేశంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి, శ్రీకాంత్ యాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు నరేందర్ రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు, మున్నూరు బాలరాజ్, కొండారెడ్డి, సత్యం సాగర్, భాస్కర్ రెడ్డి, రాందాస్, బుచ్చిరెడ్డి, రమేష్ గౌడ్, శ్యామ్ సుందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పాండు, కొండల్, రాధాకృష్ణ, అడ్డు, యాదయ్య, బారస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుపంపిణీ..

దేవరకద్ర అక్టోబర్ 29 ప్రజా వీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో గురువారము పేద ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వంప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగేందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఉమా రాజు, రాధా కొండల్, రేషన్ షాపుల వద్ద పంపిణీ చేశారు. ప్రతి ఒకరికి కూడా రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. రేషన్ షాప్ యజమానులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి నిత్య సరుకులను పంపిణీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిపిఓ రాజు, వెంకటేష్,ఆది హనుమంత్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, చెన్నయ్య, బాలరాజ్, రాఘవేందర్, డీలర్లు పాల్గొన్నారు.



జోరుగా సాగుతున్న నందిగామ మున్సిపల్ ఎన్నికల ప్రచారం.. 12, 13, 14, 15 వార్డుల్లో కూటమి నేతల విస్తృత పర్యటన.

చెప్పాం. చేస్తున్నాం.. నందిగామ అభివృద్ధే మా లక్ష్యం.ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అభ్యర్థిస్తున్నాం: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

నందిగామ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా 12, 13, 14, 15 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శాఖమూరు వంశీధర్, కౌన్సిలర్ అభ్యర్థులు గద్దె శేషు కుమారి, కొప్పాకుల వరలక్ష్మి, మేడ విజయ, షేక్ ఇమామ్ హుస్సేన్‌లతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు కూడా ప్రచారంలో పాల్గొని కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రజలను కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.పనిచేసి మీ ముందుకు వచ్చాం.. మీ అమూల్యమైన ఓటును అభ్యర్థిస్తున్నాం అని పేర్కొన్నారు. నందిగామ పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టి, పట్టణ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.రాబోయే రోజుల్లో నందిగామ పట్టణ



రూపురేఖలను మార్చేలా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి కృషి చేస్తుందని వివరించారు.మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థి శాఖమూరు వంశీధర్‌తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని, చైర్మన్ అభ్యర్థికి ఒక ఓటు, కౌన్సిలర్ అభ్యర్థికి మరో ఓటు వేయాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి అభ్యర్థుల తరపున పట్టణ అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించారు.చెప్పాం.చేస్తున్నాం.. రాబోయే రోజుల్లో నందిగామ అభివృద్ధిలో మరిన్ని మార్పులు తీసుకువస్తాం.అనే నినాదంతో కూటమి నేతలు ప్రజల ముందుకు వెళ్తూ, తమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

సోరియాసిస్ అనేది అంటువ్యాధి కాదు..

-బాధితుల పట్ల సామాజిక వివక్ష తగదు

-డాక్టర్ దాసరి చంద్రశేఖర్

పర్చూరు : అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

గురువారం ఉదయం బాపట్ల జిల్లా పర్చూరు మండలం ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద "ప్రపంచ సోరియాసిస్ దినోత్సవం" సందర్భంగా ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ సోరియాసిస్ అనేది దీర్ఘకాలిక చర్మవ్యాధి అని,ఇది ఒకరి నుంచి మరొకరికి తాకడం ద్వారా అసలు సోకదని, మన శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థ పొరపాటున చర్మ కణాలపై దాడి చేయడం వల్ల ఈ సమస్య వస్తుందనీ, సాధారణంగా చర్మ కణాలు తయారై రాలిపోవడానికి కొన్ని వారాలు పడుతుందనీ, కానీ సోరియాసిస్ ఉన్నవారిలో ఈ ప్రక్రియ కేవలం కొన్ని రోజుల్లోనే జరగడం వల్ల చర్మంపై కణాలు పేరుకుపోయి మందపాటి, వెండి రంగు పొలుసుల లాంటి ఎర్రటి మచ్చలు ఏర్పడతాయనీ, సమాజంలో సోరియాసిస్ రోగుల పట్ల ఇప్పటికీ కొన్ని అపోహలు కొనసాగుతున్నాయని, చర్మంపై కనిపించే మచ్చల కారణంగా వారిని చిన్నచూపు చూడటం, సామాజికంగా దూరం పెట్టడం బాధాకరమనీ, ఈ అపోహల వల్ల బాధితులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి, కుంగుబాటుకు గురవుతున్నారని, వ్యాధి ముదరకముందే వైద్యుని సంప్రదించి తగు సూచనలు మరియు జీవనశైలి మార్పుల ద్వారా దీనిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని, అలాగే హోమియోపతిలో సోరియాసిస్కు చక్కని మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకురాలు కే నాగరాజా, వైద్యశాలకు వచ్చిన రోగులు పాల్గొన్నారు.

19వ వార్డులో వైసీపీ ప్రచార జోరు

షేక్ సుభాని గెలుపు కోసం గడపగడపకు వెళ్లిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

నందిగామ, అక్టోబర్ 29:(ప్రజా వీక్షణం)



నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి షేక్ సుభాని ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని, ప్రతి గడపకు వెళ్లి ఓటర్లను ఆత్మీయంగా పలకరిస్తూ పార్టీ అభ్యర్థులకు మద్దతు కోరారు.ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి19వ వార్డులో ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్సీ అరుణ్ కుమార్.. కౌన్సిలర్ అభ్యర్థి షేక్ సుభాని, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మం గెలుపు కోసం కృషి చేయాలని ఓటర్లను కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఇద్దరు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.షేక్ సుభాని మంచి స్వభావం కలిగిన వ్యక్తి అని, వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.నిత్యావసర ధరల పెరుగుదలపై ప్రస్తావనప్రచారంలో భాగంగా షేక్ సుభాని మాట్లాడుతూ.. వంట నూనె నుంచి ఇంట్లో ఉపయోగించే నిత్యావసర వస్తువుల వరకు ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రజల సమస్యలను గుర్తించి, వారికి అండగా నిలిచే నాయకులను ఎన్నుకోవాలని కోరారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు అండగా నిలిచామని నాయకులు గుర్తుచేశారు. రానున్న రోజుల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు.19వ వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా షేక్ సుభానికి, చైర్మన్ అభ్యర్థి చల్లా బ్రహ్మంకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నాయకులు ఓటర్లను అభ్యర్థించారు.



GENERAL NEWS
30 శుక్రవారం అక్టోబర్ 2026
4
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

ఆదాయం పెరుగుతున్న బండ్లమ్మ దేవాలయం

హుండీల ద్వారా 60 రోజుల్లో రూ. 6,01,532 ఆదాయం

బాపట్ల : అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం చందోలులో ప్రసిద్ధిగాంచిన చందోలు శ్రీ బగళాముఖి బండ్లమ్మ అమ్మవారి దేవస్థానంలో హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా గత 60 రోజులలో రూ. 6,01,532 ఆదాయం లభించినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి. నరసింహమూర్తి తెలిపారు.దేవాదాయ శాఖ బాపట్ల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం. గోపి సమక్షంలో, దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఆలయంలోని ఐదు హుండీలను తెరిచి, బోర్డు సభ్యులు, ఆలయ పూజారులు, భక్తుల సమక్షంలో లెక్కింపు చేపట్టారు.ఈ కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ పొన్నూరు బ్రాంచ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఎం. బాలకృష్ణ, వాకా తిరుమల ప్రసాదు, రేపల్లెకు చెందిన రామచంద్రరావు బృందం, భవనం వారి పాలెం గ్రామానికి చెందిన మహిళా బృందం లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు.దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు వక్కలగడ్డ ప్రసాదు, కేతరాజు పట్టాభిరామారావు, అన్నవరపు ఉషారాణి, అయినంపూడి వెంకట పద్మజ, కుంచాల నాగవేణి, కొలనుకొండ శివలీలతో పాటు ఆలయ పూజారులు పిట్టు బళ్లారెడ్డి, కుంచెల నరసారెడ్డి, కుంచెల గోపి తదితరులు పాల్గొన్నారు.భక్తులు అమ్మవారిపై చూపుతున్న విశ్వాసం, భక్తిశ్రద్ధలకు హుండీ ఆదాయం నిదర్శనమని దేవస్థానం అధికారులు తెలిపారు.



వరద నీటి తొలగింపునకు గొర్రెల శ్రీధర్ చొరవ

సొంత నిధులతో జేసీబీ ఏర్పాటు చేసి రోడ్లపై నీటిని మళ్లింపు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబరు 29 (ప్రజా వీక్షణం)



అర్ణబ్ తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని 17, 19వ వార్డుల్లో పలు కాలనీల రహదారులు నీటమునిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ స్పందించారు.తన సొంత నిధులతో జేసీబీని ఏర్పాటు చేసి, నీరు నిలిచిన రహదారుల్లో మురుగునీరు బయటకు వెళ్లేలా కాలువలు తవ్వించారు. పనులను స్వయంగా పర్యవేక్షించి, నీటి నిల్వల కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు తీసుకున్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ గొర్రెల శ్రీధర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 19వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బోజంకి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పరిశుభ్రతను పరిశీలించిన శ్రీహరి

బాపట్ల : అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)



బాపట్ల జిల్లా బిజెపి సీనియర్ నాయకులు మరియు బాపట్ల ప్రభుత్వ ఏరియా వైద్యశాల డెవలప్ మెంట్ సొసైటీ కమిటీ మెంబర్ గుండ్రెడ్డి శ్రీహరి ఆధ్వర్యంలో గురువారం బాపట్ల ఏరియా వైద్యశాలలో పరిశుభ్రత మరియు ఎన్టీఆర్ వైద్య సేవ కేంద్రం వద్ద మినిట్ బుక్ పరిశీలించారు.అనంతరం నీటి ట్యాంకులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుగ్గిలం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏపీ నిట్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ కె.వి. కృష్ణారావు





-రవాణా ఇంజినీరింగ్, పరిశోధన రంగాల్లో నాలుగు దశాబ్దాల అనుభవం

-ప్రొఫెసర్ కృష్ణారావుకు అభినందనలు తెలిపిన ఏపీ నిట్ డీన్లు, పలువురు ఆచార్యులు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) డైరెక్టర్‌గా ప్రొఫెసర్ డాక్టర్ కె.వి. కృష్ణారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఐదేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఇప్పటి వరకు ముంబయిలోని భారతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఐఐటీ బాంబే)లో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా సేవలందించిన ఈయనకు రవాణా వ్యవస్థల ఇంజినీరింగ్, పట్టణ రవాణా ప్రణాళిక రంగాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా బోధన, పరిశోధన అనుభవం ఉంది.

విశేష విద్యా ప్రస్థానం...అవార్డులు

ప్రొఫెసర్ కృష్ణారావు 1984లో కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూ) నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. 1986లో ఐఐటీ మద్రాస్ నుంచి రవాణా ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీతోపాటు పట్టణ రవాణా ప్రణాళికలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. 1996లో ఐఐటీ బాంబేలో ఉద్యోగంలో చేరిన ఈయన, సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. స్థిరమైన పట్టణాభివృద్ధి, రవాణా ప్రణాళిక, ప్రయాణికుల ప్రవర్తనా నమూనాలు, ట్రాఫిక్ రూపకల్పన, విశ్లేషణ, రహదారుల నిర్వహణ తదితర అంశాల్లో పరిశోధనలు చేశారు. బోధన, పరిశోధన రంగాల్లో విశేష కృషికి గుర్తింపుగా ఐఐటీ బాంబే నుంచి 2008, 2012, 2016 సంవత్సరాల్లో ఉత్తమ బోధనకు సంబంధించిన అవార్డులను అందుకున్నారు.

కీలక ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం

ప్రొఫెసర్ కృష్ణారావు ఇప్పటివరకు 20 మంది డాక్టరేట్ పరిశోధకులకు మార్గదర్శకత్వం వహించడంతోపాటు, 100 మందికి పైగా సాంకేతిక విద్యార్థుల పరిశోధనలకు దిశానిర్దేశం చేశారు. అంతర్జాతీయ పరిశోధనా పత్రికలు, సదస్సుల్లో ఈయన పరిశోధనా వ్యాసాలు ప్రచురితమయ్యాయి. భారతదేశానికి అనువైన రహదారి సామర్థ్య ప్రమాణాల రూపకల్పనలో ఈయన కీలకంగా వ్యవహరించారు. ముంబయి, నవీ ముంబయి, పుణె మెట్రో రైలు వ్యవస్థల మాస్టర్ ప్లాన్ల రూపకల్పనలోనూ, ముంబయి మహానగర ప్రాంతంలో ప్రతిపాదిత ప్రయాణికుల జలరవాణా వ్యవస్థల ప్రణాళికలోనూ విశేష సేవలందించారు.

పరిపాలనలోనూ విశేష అనుభవం

ఐఐటీ బాంబేలో సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతిగా, పట్టణ శాస్త్రం, ఇంజినీరింగ్ కేంద్రం అధిపతిగా, అసోసియేట్ డీన్‌గా, డీన్‌గా, డిప్యూటీ డైరెక్టర్‌గా పలు ఉన్నత పరిపాలనా బాధ్యతలను నిర్వహించారు. విద్యా, పరిశోధనా రంగాలతోపాటు సంస్థాగత పరిపాలనలోనూ ఈయనకు విస్తృత అనుభవం ఉంది.

వెల్లువెత్తిన అభినందనలు

ఏపీ నిట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ కె.వి. కృష్ణారావును సంస్థ రిజిస్ట్రార్ డాక్టర్ పి. దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ జి. రవి కిరణ్ శాస్త్రి, డాక్టర్ వి. సందీప్, డాక్టర్ ఎన్. జయరామ్, డాక్టర్ జీబీ వీరేష్ కుమార్, డాక్టర్ హిమబిందుతోపాటు పలువురు ఆచార్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.





17, 18 వార్డుల్లో కూటమికి జోష్

- జగ్గయ్యపేట ఎమ్మెల్యే తాతయ్య రాకతో ఉత్సాహం.ఏచూరి రాము, కేతేపల్లి ప్రతిమ గెలుపు ఖాయమన్న శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య

నందిగామ. అక్టోబర్ 29 ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో 17, 18 వార్డుల్లో కూటమి హవా కొనసాగుతోంది. 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి.శ్రీ ఏచూరి రాము., 18వ వార్డు అభ్యర్థి.శ్రీమతి కేతేపల్లి ప్రతిమ లకు మద్దతుగా జరిగిన ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య హాజరయ్యారు. గోపాల్ చైర్మన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్.తో కలిసి.పట్టణంలోని ప్రధాన వీధుల్లో, వ్యాపార సముదాయాల వద్ద ఎమ్మెల్యే తాతయ్య స్వయంగా పర్యటించి, దుకాణాల వారిని, ప్రజలను కలిసి రెండు సైకిల్ గుర్తులకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ...నందిగామలో కూటమి అభివృద్ధిని చూసి ప్రజలు సంతోషంగా ఉన్నారు. ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య నాయకత్వంలో నందిగామ అభివృద్ధి చెందుతోంది. నందిగామ చైర్మన్ అభ్యర్థి శాఖమూరి వంశీదర్ నీ 17వ వార్డు ఏచూరి రాము లాంటి అనుభవజ్ఞులు , 18వ వార్డులో కేతేపల్లి ప్రతిమ లాంటి మహిళా నాయకురాలు గెలిస్తే వార్డుల్లో సమస్యలు పరిష్కారమవుతాయి అని అన్నారు.చైర్మన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్ అభ్యర్థులు ఏచూరి రాము, కేతేపల్లి ప్రతిమ మాట్లాడుతూ, ఎమ్మెల్యే తాతయ్య రాక తమకు ఎంతో బలాన్నిచ్చిందని, ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
30 శుక్రవారం అక్టోబర్ 2026
5
www.prajaveekshanam.in

ఏపుకుంటలో కూటమి శ్రేణుల ఉత్సాహం ..

జనసేన ఎంపీటీసీ అభ్యర్థి పోడియం మునీంద్రా గెలుపు తిరుగులేదు





-గ్రామ అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రచారం...

-రికార్డు స్థాయి మెజారిటీతో మునీంద్రా గెలుపు తథ్యమని కూటమి నాయకుడు కురసం రామచంద్ర రావు ధీమా!

- ఒక్కతాటిపై నిలిచిన టి. నర్సాపురం మండలం కూటమి శ్రేణులు..

- ఏపుకుంటలో జనసేన జెండా ఎగరేయడమే లక్ష్యంగా భారీ శపథం!

టి. నర్సాపురం మండలం అక్టోబర్ 29(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లాలోని ప్రతిష్టాత్మకమైన టి. నర్సాపురం మండలం, ఏపుకుంట పంచాయతీ రాజకీయ వేదికపై కూటమి హవా స్పష్టంగా కనిపిస్తోంది. పంచాయతీ పరిధిలో కూటమి తరపున జనసేన పార్టీ ఎంపీటీసీ



అభ్యర్థిగా బరిలో నిలిచిన యువ నాయకులు పోడియం మునీంద్రా అత్యధిక మెజారిటీతో తిరుగులేని విజయం సాధించబోతున్నారని స్థానిక కూటమి ప్రముఖ నాయకులు కురసం రామచంద్ర రావు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామచంద్ర రావు ఉత్సాహభరిత వాతావరణంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయన్నారు. స్థానికంగా జనసేన పార్టీ అభ్యర్థి పోడియం మునీంద్రా చేస్తున్న ప్రజాసేవ, ప్రజలతో ఆయనకున్న సత్సంబంధాలే ఆయనను విజయతీరాలకు చేర్చుతాయని పేర్కొన్నారు. అలాగే "గ్రామాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి అభ్యర్థి మునీంద్రాకు ఏపుకుంట ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. రాబోయే ఎన్నికల్లో రికార్డు స్థాయి మెజారిటీతో ఆయన గెలుపొందడం తథ్యం," అని రామచంద్ర రావు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, యువకులు, కూటమి శ్రేణులు ఒక్కతాటిపై నిలిచి ఏపుకుంట పంచాయతీలో జనసేన జెండాను అత్యున్నతంగా ఎగరేస్తామని శపథం చేశారు. ప్రచార పర్వాన్ని మరింత ఉధృతం చేయాలని, గ్రామ సమస్యల పరిష్కారానికి కూటమి అభ్యర్థి గెలుపే ఏకైక మార్గమని ఈ సందర్భంగా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పాయం రమేష్, పాయం లక్ష్మణస్వామి, కురసం శ్రీరామమూర్తి, నారం లక్ష్మణ్ స్వామి, పాయం రాజు, పాయం నరసింహారావు, కోర్సం సత్యనారాయణ, పూణెం కన్నారావు, పూణెం సూరిబాబు, పూనెం కాటప్ప రాజు, పాయం చిన్న రమేష్, పాయం వెంకన్న బాబు తదితరులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

ఎల్ నినో ప్రభావంతో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి..

మంత్రి దామోదర రాజనర్సింహ ని కోరిన ఎమ్మెల్యే జియంఆర్..

దేవరకద్ర అక్టోబర్ 29 ప్రజావి క్షణం

ఎలి నినో ప్రభావంతో తాగునీటి సమస్య లేకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సిమను, స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, గురువారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి కోరారు.

సెక్రటేరియట్‌లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ,ని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిశారు.ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రివర్యులనుఆయన కోరారు. దేవరకద్ర నియోజకవర్గంలోని గ్రామాల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్‌కు అవసరమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు, పెద్ద ఎత్తున నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలనిఆయన విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు.అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారిని ఎమ్మెల్యే జియంఆర్ కలిసి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో నూతన బస్ డిపో ఏర్పాటు చేయాలనిఆయన విజ్ఞప్తి చేశారు.నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు, వివిధ ప్రాంతాలకు బస్సుల రాకపోకలను సులభతరం చేసేందుకు దేవరకద్రలో బస్ డిపో ఏర్పాటు ఎంతో అవసరమని వివరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. అని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.





ఆర్నబ్ తుఫాన్ బీభత్సం:

ములకలపల్లి మండలంలో నేలకొరిగిన వరి, పత్తి పంటలు..

దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు!

-మూకమామిడి పంచాయతీలో పర్యటించిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి..

-నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్.

ములకలపల్లి, అక్టోబర్ 29:అక్టోబర్ 29(ప్రజా వీక్షణం)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండలంలో ఆర్నబ్ తుఫాన్ సృష్టించిన బీభత్సం అన్నదాతల జీవితాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలు, వీచిన ఈదురు గాలుల తాకిడికి మండల వ్యాప్తంగా కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటతో పాటు, చేతికొచ్చిన పత్తి పంట పూర్తిగా నేలమట్టమయ్యాయి. మూకమామిడి గ్రామ పంచాయతీ పరిధిలోని మొగరాలగుప్ప గ్రామంలో గురువారం సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పర్యటించి, వర్షాల వల్ల దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు పడుతున్న వేదనను స్వయంగా చూసి చలించిపోయారు. కళ్ల ముందే కరిగిపోయిన కష్టార్జితం.. అష్టకష్టాలు పడి పండించిన పంట.. చేతికి వచ్చే తరుణంలో కళ్ల ముందే నేలపాలైంది. పెట్టుబడి కూడా దక్కని దయనీయ స్థితిలో మా మండల రైతులున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలి." అని కోర్సా ఆదిలక్ష్మి, సర్పంచ్ డిమాండ్ చేశారు. అలాగే సంవత్సరమంతా చెమటోడ్చి, అప్పులు చేసి



పండించిన పంట నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. వరి పంట విషయానికి వస్తే కోత దశకు చేరుకున్న వరి పొలాలు పూర్తిగా నీట మునిగి, గింజ రాలిపోయే స్థితికి చేరుకున్నాయి. ఇక తెల్ల బంగారంగా భావించే పత్తి ఈదురు గాలులకు రాలిపోయి, తడిచిముద్దయిపోవడంతో నాణ్యత కోల్పోయింది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని, తాము ఏ విధంగా బతకాలని రైతులు కంటతడి పెట్టుకుంటున్నారు. సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి కీలక డిమాండ్లు: బాధిత రైతులతో మాట్లాడి వారి కష్టాలను ఓదార్చిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి ప్రభుత్వానికి పలు విజ్ఞప్తులు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారులు వెంటనే క్షేత్రస్థాయికి వచ్చి, ప్రతి రైతు పొలాన్ని పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని కోరారు. సర్కారు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకునేలా ఆసరాగా నిలవాలని, అర్హులైన ప్రతి రైతుకూ తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అప్పుల ఊబిలో కూరుకుపోతున్న అన్నదాతలకు ప్రభుత్వ పరంగా భరోసా కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోర్సా శ్రీకృష్ణ, రైతులు కోర్సా పాపారావు, వెంకటేష్, భోగం సాయి, మడకం నవీన్, మహిళా రైతులు కోర్సా రాములమ్మ, భాను మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణపై పీఓలు,ఏపీఓలకు

రెండో విడత శిక్షణ

బాపట్ల : అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశాల మేరకు రెండో విడత సాధారణ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నవంబర్ 5న జిల్లాలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు (పీఓలు), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏపీఓ)లకు గురువారం పట్టణ పరిధిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో రెండో విడత శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణలో పోలింగ్ రోజు చేపట్టాల్సిన విధులు, పోలింగ్ కేంద్రంలో అనుసరించాల్సిన ఎన్నికల నిబంధనలు, ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ, పోలింగ్ సామగ్రి వినియోగం, ఎన్నికల సంబంధిత రికార్డుల నిర్వహణ, పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని సంబంధిత అధికారులకు అప్పగించే విధానాలపై అధికారులు శిక్షణ అందించారు.ఎన్నికల విధులపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని శిక్షణలో సూచించారు.మాస్టర్ ట్రైనర్లు జి. ఉదయ్ శంకర్, సీహెచ్. బాలకోటేశ్వరరావు బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, వివిధ కవర్లు, ఎన్నికల ఫారాలు పూర్తి చేసే విధానాలను క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో బి.సి.సంక్షేమ శాఖ మరియు బాపట్ల మండల ఆర్ ఓ శివలీల,ఎంఇఓ ఎస్ నిరంజన్,పి ఓ లు,ఏ పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.



GENERAL NEWS
30 శుక్రవారం అక్టోబర్ 2026
6
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

తుఫాన్ దెబ్బకు కుదేలైన మండపేట రైతాంగాన్ని

ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి..

నవతరం పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నందికోళ్ల రాజు డిమాండ్



మండపేట : అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

ఆర్నాబ్ తుఫాన్ ప్రభావంతో మండపేట మండలంలో సుమారు 16,500 ఎకరాల్లో వరి పంట నేలవాలి రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, ప్రభుత్వం స్పందించి తక్షణమే రైతులకు పూర్తిస్థాయి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని నవతరం పార్టీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి నందికోళ్ల రాజు డిమాండ్ చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన మాట్లాడుతూ.....చేతికొచ్చే తరుణంలో పంట నీటమునిగి రైతులు కన్నీరుమున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం నష్టం భారీగా ఉందని, ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో వేగంగా పరిశీలనలు పూర్తి చేసి, ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా పరిహారం విడుదల చేయాలన్నారు. అలాగే పొడ తెగులు, దోమపోటు వంటి సమస్యల బారిన పడకుండా రైతులకు అవసరమైన ఉచిత సస్యరక్షణ మందులను ప్రభుత్వం సరఫరా చేయాలని కోరారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా నవతరం పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కొబ్బరికాయ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని నందికోళ్ల రాజు ఓటర్లను అభ్యర్థించారు.

మంచి వ్యక్తి, పిలిస్తే పలికే వ్యక్తి.చల్లా బ్రహ్మేశ్వరరావు (బ్రహ్మం) గారిని మున్సిపల్ చైర్మన్ గా గెలిపించాలని...

ఓటర్లను అభ్యర్థించిన జుఇ మీూా డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు





-నందిగామ పట్టణంలో అభివృద్ధికి బాటలు వేసిందే...

-వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ



హయాంలో. మరింత అభివృద్ధి జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

నందిగామ అక్టోబర్.29 (ప్రజా వీక్షణం)

నందిగామ పట్టణంలోని 8, 9 వ వార్డులలో ఇంటింటికి తిరుగుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించిన జుఇ మీూా డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గత ఐదేళ్ల కాలంలో మా హయాంలో మంజూరు చేయించిన 100 పడకల ఆసుపత్రి – కేంద్రీయ విద్యాలయం. నిర్మాణాలకు స్థలాలను మార్చారు తప్పితే ఈ రెండున్నరేళ్లలో తెలుగుదేశం పాలకులు నందిగామకు చేసిందేమీ లేదని – మంజూరు చేయించింది ఏమీలేదని ఓటర్లకు వివరించిన జుఇ మీూా డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మధ్యలో ఆగిపోయిన అభివృద్ధి... కొనసాగాలంటే. మరింత అభివృద్ధి జరగాలంటే. మంచి వ్యక్తి చల్లా బ్రహ్మేశ్వరరావు (బ్రహ్మం) గారిని మున్సిపల్ చైర్మన్ గా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలు అందుబాటులో ఉండే వ్యక్తులు... మంచి వ్యక్తులు. యువకులకు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అవకాశం ఇచ్చాం.వారిని గెలిపించి మంచి చేసే వారికి మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మద్దూకూరి సాయి, సూర్యదేవర పూర్ణయ్య, గుంటుపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

డ్రైన్లలో నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలి

తాడేపల్లిగూడెం స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఏసుబాబు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబరు 29 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పట్టణంలో ఎక్కడా వర్షపు నీరు నిలిచిపోకుండా సాఫీగా ముందుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఎం.ఏసుబాబు అధికారులను ఆదేశించారు. అర్నబ్ తుపాను నేపథ్యంలో భీమవరం రోడ్డు, తణుకు రోడ్డు, ఏలూరు రోడ్డు, నల్లజర్ల రోడ్లతోపాటు బొడిగట్టు డ్రైన్ కాలువలో నీటి ప్రవాహాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ డ్రైన్లలో నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. గాలులకు చెట్లు విరిగి పడిన ప్రాంతాల్లో ట్రీ కట్టర్, నిచ్చెనల సహాయంతో వాటిని తొలగించే పనులను వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. రహదారులపై పడిన చెట్ల కొమ్మలు, చెత్తాచెదారాన్ని తక్షణమే తొలగించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. పట్టణవ్యాప్తంగా పారిశుద్ధ్య సిబ్బంది రోడ్లు, డ్రైన్ల శుభ్రత పనులను నిరంతరం కొనసాగించాలని, ముఖ్యంగా ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగాల అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి అభ్యర్థులు:

బోడిపల్లి రవిబాబు, నిమ్మల రాజశేఖర్

చెన్నారావుపాలెం, అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం గూడెం మాదారం సెగ్మెంట్‌లో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. గూడెం మాదారం సెగ్మెంట్ కూటమి వీూజ అభ్యర్థి బోడిపల్లి రవిబాబు మరియుూజ అభ్యర్థి నిమ్మల రాజశేఖర్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు.ప్రచారంలో భాగంగా గూడెం మాదారం, చెన్నారావుపాలెం, తిమ్మాపురం గ్రామాల్లో అభ్యర్థులు విస్తృతంగా పర్యటిస్తూ, గడపగడపకూ వెళ్లి ఓటర్లను కలిశారు. స్థానిక ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) నాయకులు, గ్రామాల ప్రజలు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నందిగామ 14వ వార్డులో సీపీఎం అభ్యర్థి సయ్యద్ బాజీద్‌కి ప్రజల నుండి విశేష ఆదరణ

నందిగామ అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపాలిటీ 14వ వార్డులో సీపీఎం కౌన్సిలర్ అభ్యర్థి సయ్యద్ బాజీద్ ఇంటింటి ప్రచారాన్ని ఉధృతం చేశారు. గురువారం నాడు వార్డులోని పలు వీధుల్లో విస్తృతంగా పర్యటిస్తూ, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రచారంలో పాల్గొన్న బాజీద్‌కి స్థానిక ప్రజల నుండి ఘనస్వాగతం లభించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం: వార్డులో ప్రధానంగా వేధిస్తున్న మంచినీరు, డ్రైనేజీ వ్యవస్థలను పునర్నిర్మించడంతో పాటు, పెంచిన ఇంటి పన్ను, నీటి పన్నులపై మున్సిపల్ కౌన్సిల్‌లో గళమెత్తుతానని హామీ ఇచ్చారు.వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఎం నందిగామ మండల కార్యదర్శి కె. గోపాల్, నాయకులు సయ్యద్ ఖాసిం, కర్రి వెంకటేశ్వరరావు, గోపి నాయక్, జంగా దామోదర్ మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పై విమర్శలను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు..

-రైతులను పరామర్శిస్తే విమర్శలా? రైతులతో రాజకీయంపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం..

-డోకూర్‌కు కృష్ణా జలాలను తీసుకొచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,నరేందర్ రెడ్డి కృషి..

దేవరకద్ర,అక్టోబర్ 29 ప్రజావిక్షణశీ

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో డోకూర్ గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి రైతులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అంజల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను దేవరకద్ర మండల బిఆర్ఎస్ గురువారం నాయకులు ఖండించారు.పంటలు ఎండిపోయి నష్టాల్లో ఉన్న రైతులను పరామర్శించడం పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన అన్నారు.డోకూర్ గ్రామానికి కృష్ణా జలాలను తీసుకువచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ నరేందర్ రెడ్డిలదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేతల కౌంటర్..మరోవైపు కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలకు దేవరకద్ర బీఆర్ఎస్ నాయకులు దీటుగా బదులిచ్చారు. గత పదేళ్లలో ఒక్క ఎకరా పంట కూడా ఎండిపోకుండా చర్యలు తీసుకున్నామని, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని పేర్కొన్నారు.ప్రస్తుతం రైతులు పంట నష్టాలతో ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం రైతుబంధు ఎప్పుడు ఇస్తుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రశ్నలు లేవనెత్తుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిపై విమర్శలు చేసే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదని వ్యాఖ్యానించారు.చెక్‌డ్యామ్‌ల ధ్వంసంపై ఆరోపణలు.. చెక్‌డ్యామ్‌లను ధ్వంసం చేసి ఇసుకను తరలిస్తున్నది మీరేనంటూ కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేశారు. రైతుల సమస్యలపై రాజకీయాలు చేయడం మానుకొని, పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

30 శుక్రవారం అక్టోబర్ 2026

7

www.prajaveekshanam.in

కూటమి మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్ ను గెలిపించండి

ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వరప్రసాద్ యాదవ్



నెల్లూరు : అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

నెల్లూరు నగర పాలక సంస్థ ఎన్నికలలో కూటమి మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేద, బడుగు బలహీన వర్గాల నేత పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ కు బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు,యువత విద్యార్థులు సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ నగర ప్రజానికానికి విజ్ఞప్తి చేశారు.గురువారం నెల్లూరు లో జరిగిన విలేకరుల సమావేశంలో వరప్రసాద్ యాదవ్,యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది, తిరువీధుల శంకర్ ప్రసాద్,మాల మహా నాడు రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ లతో కలిసి మాట్లాడారు.నెల్లూరు నగర పాలక సంస్థ టీడీపీ మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్ విజయం బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల ఆత్మ గౌరవాన్ని పెంపొందిస్తుందని వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. టీడీపీ పాలన లోనే బలహీన వర్గాల, మహిళల సాధికారత సాధ్యమన్నారు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , పురపాలిక శాఖ మంత్రి నారాయణ సారథ్యంలో , నగరాలలో, పట్టణాల్లోమౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందని ఈ అభివృద్ధిని కొనసాగించేందుకు ప్రజలందరూ టీడీపీ మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని వరప్రసాద్ యాదవ్, శంకర్ ప్రసాద్ ,విజ్ఞప్తి చేశారు.నెల్లూరు నగరం లో మేయర్ పోటీ వైసీపీ పెత్తశీ దారీ వర్గానికి టీడీపీ కూటమి ప్రజాస్వామ్య వర్గానికి మధ్య జరుగు తున్న ఎన్నికల పోరు లో ప్రజలు విజ్ఞత తో ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని వరప్రసాద్ యాదవ్ కోరారు.జాతీయ యానాది హక్కుల పోరాట సమితి, రాష్ట్ర అధ్యక్షుడు, అడ్వకేట్ డనోటరీ తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ యానాదుల సమస్యల పరిష్కారానికి,అభివృద్ధికి టీడీపీ మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్ అనేక సేవలు అందించారని వారికి నెల్లూరు నగర యానాది ప్రజలు ఓట్లు వేసి గెలిపిశీచి, రాబోయే రాజులలో యానాది కాలనీ మౌలిక వసతులుకలిపించి మన యానాది కాలనీల అభివృద్ధిజరుగుతుంది అని అన్నారు. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ మంత్రి నారాయణ,ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జనసేన, బీజేపీ శ్రేణుల సమిష్టి కృషితో నెల్లూరు నగర మేయర్ గా రూప్ కుమార్ యాదవ్ అఖండ విజయం సాధించటం ఖాయం అని అన్నారు. ఈ సమావేశం లో ఓబీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కృష్ణ,చరణ్,మహేష్,సుధీర్,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన

జనరల్ అబ్జర్వర్ ఏ.ఏ.ఎల్. పద్మావతి

బాపట్ల : అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

బాపట్ల జిల్లాలో నవంబర్ 5 న జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా గురువారం బాపట్ల మండల పరిధిలోని బేతపూడి, వెదుళ్లపల్లి,స్టువర్టపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను జనరల్ అబ్జర్వర్ ఏ.ఏ.ఎల్. పద్మావతి సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలు, ఓటర్ల ప్రవేశం, నిష్క్రమణ మార్గాలు, రిసెప్షన్ ఏర్పాట్లు, తాగునీరు తదితర కనీస మౌలిక సదుపాయాలపై పలు సూచనలు జారీ చేశారు.పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లను సక్రమంగా పూర్తి చేసి, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని జనరల్ అబ్జర్వర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (జడ్పీ సీఈఓ), బాపట్ల ఆర్డీఓ,ఎంపీడీఓ, తహసీల్దార్ తదితర అధికారులు జనరల్ అబ్జర్వర్ వెంట ఉన్నారు.



జీలుగుమిల్లి ఎంపీటీసీ బరిలో చాట్రాతి ప్రసాద్

-శ్రీ జగదాంబ అమ్మవారి దర్శనంతో ఘనంగా ఎన్నికల ప్రచారం ప్రారంభం

-కుండ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి

జీలుగుమిల్లి అక్టోబర్ 29(ప్రజావీక్షణం)



రానున్న నవంబర్ 05వ తేదీన జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏలూరు జిల్లాలోని జీలుగుమిల్లి మండలం నుండి ఎంపీటీసీ అభ్యర్థిగా చాట్రాతి ప్రసాద్ బరిలో నిలుస్తున్నట్లు ప్రకటించారు. గురువారం స్థానిక శ్రీ జగదాంబ అమ్మవారిని దర్శించుకుని ఆయన తన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల గుర్తు అయిన 'కుండ గుర్తు' పై ఓటు వేసి, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని జీలుగుమిల్లి ప్రజలను కోరారు.అనంతరం ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. తనకు పదవులు ముఖ్యం కాదని ప్రజా సేవే ధ్యేయం అంటూ చాలాకాలం తర్వాత జీలుగుమిల్లి ఎంపీటీసీ స్థానం జనరల్ (సాధారణ) స్థానానికి దక్కిందని గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తనని ఆశీర్వదించి గెలిపిస్తే.. ఎల్లప్పుడూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, పేదలందరికీ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. గ్రామ సర్వతోముఖాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.తాను ఎన్నికల్లో గెలిచినా, ఓడినా ఇప్పటివరకు జీలుగుమిల్లి అభివృద్ధికి ఎంతో సేవ చేశానని ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి, జిల్లా పరిషత్ పాఠశాలకు తన వంతు సహకారం అందించడంతో పాటు, మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించి గ్రామంపై తనకున్న మమకారాన్ని చాటుకున్నానని తెలిపారు. అంతేకాకుండా, గ్రామంలో నిర్వహించిన ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమానికి తన కుటుంబం తరఫున ఎంతో ఆర్థిక చేయూతనిచ్చినట్లు ఆయన గుర్తుచేశారు. తనకు ఎంపీటీసీగా అవకాశం కల్పిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతానని ప్రసాద్ ఉద్ఘాటించారు. విజ్ఞులైన జీలుగుమిల్లి ఓటర్లు అందరూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన మరోసారి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు బుగ్గల శివరాం, గుజ్జు ప్రసాద్, కోలా లక్ష్మణ్, కొండపల్లి ప్రసాద్, కోర్ల రామయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాద్‌కు సంఘీభావం తెలిపారు.

నందిగామలో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం

భారీ మెజారిటీతో అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తున్నాం: యలగాల నూకానమ్మ యాదవ్

నందిగామ, అక్టోబర్ 29: (ప్రజా వీక్షణం)

నందిగామ నియోజకవర్గంలో మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులకు భారీ మెజారిటీ సాధించేలా కృషి చేస్తున్నామని టీడీపీ రాష్ట్ర నాయకురాలు యలగాల నూకానమ్మ యాదవ్ అన్నారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నందిగామ పట్టణంలోని 28, 10, 23, 16, 17, 18వ వార్డుల్లో అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆమె విస్తృత ప్రచారం నిర్వహించారు.మొదట 28వ వార్డులో తోటకూర సూర్యనారాయణతో కలిసి స్థానిక ప్రజలను కలుసుకుని కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం 10వ వార్డులో కొండూరి వెంకట్రావు, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ జ్వాల, శరత్ తదితర నాయకులతో కలిసి ప్రచారం చేపట్టారు. అలాగే 16, 17, 18, 23వ వార్డుల్లో కసర్ల లక్ష్మీనారాయణ, ఏచూరి రాము, న్యాయవాది కరీముల్లా తదితరులతో కలిసి ప్రజలను కలుసుకుని అభ్యర్థుల విజయానికి కృషి చేశారు.ఈ సందర్భంగా నూకానమ్మ యాదవ్ మాట్లాడుతూ, ఓటర్లు తమ ఓటును సైకిల్ గుర్తుకు వేయడంతోపాటు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తులకు కూడా అవగాహన కల్పించి కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపేలా చూడాలని కోరారు.అనంతరం శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్, స్వర్ణలత తదితర నాయకులతో కలిసి పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

గూరకొండ గ్రామంలో 740 స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..





దేవరకద్ర అక్టోబర్ 29 ప్రజావిక్షణం

ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు కార్డుల అందజేత.. ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు చేసిన సర్పంచ్ దాసరి చినమ్మ ఉషనప్పదేవరకద్ర మండల పరిధిలోని గూరకొండ గ్రామంలో గురువారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ దాసరి చినమ్మ ఉషనప్ప, ఆధ్వర్యంలో గ్రామానికి మంజూరైన 740 స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారి (జీపీవో), వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, రేషన్ డీలర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం ఇస్తున్నామని సర్పంచ్ తెలిపారు. అదేవిధంగా స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తుండటంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే జీఎంఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన సర్పంచ్ అనంతరం సర్పంచ్ దాసరి చినమ్మ ఉషనప్ప గారు, వార్డు సభ్యులతో కలిసి గూరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించారు. అలాగే యూనిఫామ్ ధరించకుండా వచ్చిన విద్యార్థులను, ప్రతిరోజూ పాఠశాలకు ప్రభుత్వ యూనిఫామ్స్, బూట్లు ధరించి రావాలని సూచించడం జరిగింది.అలాగే విద్యార్థులందరూ మంచిగా చదువుకొని, మంచి ఫలితాలు సాధించి మన గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరడం జరిగింది.అదేవిధంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించి, నాణ్యమైన విద్యను అందించాలని సర్పంచు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

తుఫాను ప్రభావిత ఉద్యాన పంటల పరిశీలన

రైతులకు శాస్త్రీయ సూచనలు అందించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబరు 29 (ప్రజా వీక్షణం)

అర్నబ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ఉద్యాన పంటలను డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయానికి చెందిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వెంకట్రామన్నగూడెంలోని కృషి విజ్ఞాన కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు డా. ఈ. రేఖ (ఉద్యానశాస్త్రం), డా. ఏ. దేవి వరప్రసాద్ రెడ్డి (మత్స్యశాస్త్రం), డా. కె. అర్చన (వ్యవసాయ విస్తరణ), ద్వారకాతిరుమల మండల ఉద్యాన అధికారి అమర్‌నాథ్ ఉంగుటూరు మండలంలోని గోపాలపురం, గొల్లగూడెం గ్రామాల్లో పర్యటించి, పంట నష్టాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు పలు సూచనలు చేశారు. ఆయా గ్రామాల్లోని అరటి, ఆయిల్‌పామ్, బొప్పాయి, మిరప, వంగ పంటలను పరిశీలించారు. తుఫాను ప్రభావంతో పొలాల్లో నీరు నిల్వ ఉండటం, కొన్ని ప్రాంతాల్లో మొక్కలు నేలవాలడం వంటి సమస్యలను గుర్తించారు. పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా మురుగు కాలువల ద్వారా అదనపు నీటిని బయటకు పంపించాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. నేలవాలిన మొక్కలకు తగిన ఆసరా కల్పించాలని, పంటల పరిస్థితిని బట్టి తక్షణ యాజమాన్య చర్యలు చేపట్టాలని తెలిపారు. తుఫాను ప్రభావం నుంచి పంటలను కాపాడుకునేందుకు పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతులను తెలియజేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ తుఫాను ప్రభావిత ప్రాంతాల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంటల పరిస్థితిని నిరంతరం గమనిస్తూ, పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. శాస్త్రవేత్తల సూచనల మేరకు పంటల యాజమాన్య చర్యలు చేపట్టడం ద్వారా పంట నష్టాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని వివరించారు.



తుపానుతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబరు 29 (ప్రజా వీక్షణం)

అర్నబ్ తుఫాను ప్రభావంతో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. తాడేపల్లిగూడెం మండలంలోని కృష్ణయ్యపాలెం, నవాబుపాలెం, ఆరుళ్ళ, మారంపల్లి, జగన్నాధపురం గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంటలను ఆయన గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత రైతులకు ప్రభుత్వ పరంగా సహాయం అందేలా తగిన చర్యలు తీసుకుంటామని భరోషానిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అర్నబ్ తుఫాను ప్రభావంతో తాడేపల్లిగూడెం మండలంలో ప్రాథమికంగా 27 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లినట్లు గుర్తించి, ఆయా నివేదికలను ప్రభుత్వానికి అందజేశామని తెలిపారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు అండగా నిలవటంతోపాటు వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రైతులు తమ పంటల వివరాలను నమోదు చేసుకునే ఈ-కేవైసీ సమయంలోనే పంటల బీమా కూడా చేయించుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు ప్రభుత్వ పరిహారంతో పాటు బీమా సొమ్ము కూడా రైతులకు కొంతమేర ఆర్థికంగా తోడ్పడుతుందన్నారు. తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు విపత్తుల నిర్వహణ నిధుల నుంచి కేంద్ర ప్రభుత్వం కూడా తగిన సహాయం అందించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు. జగన్నాధపురం గ్రామంలో యానాది సామాజిక వర్గానికి చెందిన 30 కుటుంబాలు నివసిస్తుండగా, వారిలో ఎనిమిది కుటుంబాలకు మాత్రమే ఇళ్ల స్థలాల పట్టాలు ఉన్నాయని, మిగిలిన 22 కుటుంబాలకు కూడా త్వరితగతిన పట్టాలు మంజూరు చేసి, ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

బుట్టాయిగూడెం మండలంలో హోరాహోరిగా జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం!





- పాలకుంట, రెడ్డిగణపవరం, రామారావు సెంటర్, వెళ్ళుతురువారిగూడెం గ్రామాల్లో హోరెత్తిన సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జోరు

- అడుగడుగునా ఘనస్వాగతం పలికిన మహిళలు.. తెల్లం రమేష్‌కు నీరాజనాలు

బుట్టాయిగూడెం అక్టోబర్ 29(ప్రజా వీక్షణం)

స్థానిక సంస్థల ఎన్నికల వేడి ఏలూరు జిల్లాలోని బుట్టాయిగూడెం మండలంలో తారాస్థాయికి చేరింది. ప్రజల పక్షాన నిలిచి పోరాడే నాయకుడిగా గుర్తింపు పొందిన సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జడ్పీటీసీ అభ్యర్థి తెల్లం రమేష్ తన ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. గురువారం ఆయన పాలకుంట, రెడ్డిగణపవరం, రామారావు సెంటర్, వెళు ళ్తురువారిగూడెం తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఉదయం నుంచే గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి, ప్రతి ఓటరును నేరుగా కలిసి తమ పార్టీకి మద్దతు తెలపాలని అభ్యర్థించారు.ప్రచారంలో భాగంగా గ్రామాల్లోకి ప్రవేశించిన తెల్లం రమేష్‌కు స్థానిక ప్రజలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. సాంప్రదాయబద్ధంగా హారతులు పట్టి, తమ ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రచార యాత్ర సాగిన దారులన్నీ జనసంద్రంగా మారాయి. గ్రామాల్లోని ప్రజలు తమ సమస్యలను, ఇబ్బందులను అభ్యర్థి తెల్లం రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన, తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా పనిచేస్తానని, ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారానికి నాణ్యమైన కృషి చేస్తానని ఘంటాపథంగా హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తెల్లం రమేష్ మాట్లాడుతూ.. “నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజల పక్షాన నిలబడి నిఖార్సైన పోరాటాలు చేసేది ఒక్క న్యూడెమోక్రసి పార్టీయే. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి, నిరుపేదల సంక్షేమమే మా ధ్యేయం” అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీట వేస్తూ, నియోజకవర్గ మరియు మండల ప్రగతిని కాంక్షించే తమ పార్టీకి ఓటర్లు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, పేదల సంక్షేమం కోసం నిబద్ధతతో కూడిన పాలన అందించడమే తన లక్ష్యమని పేర్కొంటూ, ఈ అభివృద్ధి బాటలో తనకు ఒక్క అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ విస్తృత ప్రచార కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాలుపంచుకున్నాయి. నాయకులు తగరం బాబురావు, కొవ్వాసు గోవిందరాజు, న్యాయవాది బాషా శ్యాంబాబు, కోర్సా రాంబాబు, గోగుల వెంకటరెడ్డి, కోవాసి రాజు, కట్టం సిరమయ్య, కట్టం చినమంగరాజు, గుజ్జు రమేష్, ధర్ముల వెంకటేష్, గూగుల్ గంగరాజు, కొచ్చేల రాంబాబు, గురు గుంటల లచ్చిరెడ్డి, పట్ల శ్రీను, గజ్జల మక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు హాజరై ప్రచారాన్ని దిగ్విజయం చేశారు.

నందిగామ 1వ వార్డులో కూటమి బీజేపీ అభ్యర్థి

సీతారామయ్య విస్తృత ప్రచారం

నందిగామ అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపాలిటీ 1వ వార్డులో కూటమి బలపరిచిన బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి తొర్లికొండ సీతారామయ్య ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. వార్డులోని పలు వీధుల్లో పర్యటిస్తూ, స్థానిక ఓటర్లను కలిపి తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సమస్యల పరిష్కారమే ధ్యేయం: వార్డులో ప్రధానంగా ఉన్న తాగునీరు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.రూ. 19 కోట్ల అభివృద్ధి నిధులు: మున్సిపాలిటీకి మంజూరైన రూ. 19 కోట్ల అభివృద్ధి నిధులతో పాటు స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సహకారంతో 1వ వార్డును సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమం: నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, రోడ్ల విస్తరణ పనులు వేగంగా సాగుతున్నాయని, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్‌తో పాటు తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.?ఈ కార్యక్రమంలో కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బొల్లారం డివిజన్ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం!

శ్రీరాంనగర్ కాలనీ, పూరి జగన్నాథ్ టెంపుల్ వెనుక అక్రమ నిర్మాణాల తొలగింపు

పటాన్ చేరు : అక్టోబర్ 29(ప్రజా వీక్షణం)

అమీన్పూర్ సర్కిల్ బొల్లారం డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీ, పూరి జగన్నాథ్ టెంపుల్ వెనుక ప్రాంతాల్లో మున్సిపల్, మండల అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టి అక్రమ నిర్మాణాలను తొలగించారు. ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



జుజ్జూరులో కూటమి అభ్యర్థుల ఇంటింటి ప్రచారం

గెలుపే లక్ష్యంగా గడపగడపకు ప్రచారం.. సమస్యల పరిష్కారానికి హామీ



జుజ్జూరు: అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో కాపా రాంబాబు ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థుల ఇంటింటి ప్రచారం ఉత్సాహంగా సాగింది. నాయకులు గడపగడపకు వెళ్లి ప్రజలను కలుసుకుంటూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కూటమి తరఫున సెగ్మెంట్-1 ఎంపీటీసీ అభ్యర్థి షేక్ షేక్రున్ బేగంకు సైకిల్ గుర్తుపై, జెడ్పీటీసీ అభ్యర్థి నిమ్మల రాజశేఖర్‌కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.గ్రామాభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను ఆదరించాలని నాయకులు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కొమ్మూరి శేషుతో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

30 శుక్రవారం అక్టోబర్ 2026

www.prajaveekshanam.in

ములకలపల్లిలో ఉద్రిక్తత..

సర్వసభ్య సమావేశాన్ని బాయ్ కాట్ చేసిన సర్పంచులు!





-ఇందిరమ్మ ఇళ్ల జాబితా కాంగ్రెస్ నాయకులకేనా? అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం

- గ్రామ ప్రథమ పౌరులను కాదని కమిటీలకు ప్రాధాన్యత ఇవ్వడంపై సర్పంచుల ధ్వజం

-50 రోజులుగా పంచాయతీ నిధులకు బ్రేక్.. ఇదే తీరు కొనసాగిస్తే ధర్నాకు అల్టిమేటం

ములకలపల్లి అక్టోబర్ 29(ప్రజా వీక్షణం):


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల కేంద్రంలో పంచాయతీ నోడల్ ఆఫీసర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు, పంచాయతీ నిధుల నిలుపుదలపై అధికారుల తీరును నిరసిస్తూ మండలంలోని పలువురు సర్పంచులు సమావేశాన్ని మధ్యలోనే బాయ్‌కాట్ చేసి బయటకు వెళ్లిపోయారు. దీంతో మండల కార్యాలయం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, నేరుగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు, ఇందిరమ్మ కమిటీలకే జాబితాలు ఇవ్వడంపై సర్పంచులు భగ్గుమన్నారు. దీనిపై సమావేశంలో నిలదీయగా.. స్వయంగా మండల ఎంపీడీవోనే “అవును మేమే ఇచ్చాము” అని ఒప్పుకోవడం గమనార్హం. ప్రజల చేత ఎన్నుకోబడిన తమకు విలువ లేకుండా పోయిందని, గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులదే పెత్తనం నడుస్తోందని సర్పంచులు మండిపడ్డారు.అలాగే, పంచాయతీలలో నిధులు జమ అయి 50 రోజులు గడుస్తున్నా, వర్క్ ఐడీలు లేవనే సాకుతో ఎంపీడీవో, ఎంపీవో నిధులను నిలిపివేశారని సర్పంచులు ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన పంచాయతీలకు మాత్రం వర్క్ ఐడీలతో నిధులు డ్రా చేసుకునేందుకు అనుమతి ఇస్తున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. మండలంలో కంప్యూటర్ ఆపరేటర్ కొరత ఉందని గత నాలుగు నెలలుగా చెబుతున్నా పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.ప్రజాప్రతినిధులుగా ఎన్నికై దాదాపు 10 నెలలు దాటినా, అధికారులు సర్పంచులను పట్టించుకోకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకే ప్రాధాన్యత ఇస్తున్నారని సర్పంచులు వాపోయారు. అభివృద్ధి విషయంలోనూ వివక్ష చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వైఖరిని తక్షణమే మార్చుకోకపోతే.. పంచాయతీ అభివృద్ధి పనులను నిలిపివేసి, మండలంలోని సర్పంచులందరూ కలిసి ప్రజలతో కలిసి మండల కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో తిమ్మంపేట సర్పంచ్ తుర్రం శ్రీనివాస్, గూడెం సర్పంచ్ బానోత్ ధర్మ, ముత్యాలంపాడు సర్పంచ్ కల్లూరు కిషోర్, పొగళ్లపల్లి సర్పంచ్ మడకం రవి, పాత గంగారం సర్పంచ్ సోడే చైతన్య, గుట్టగూడెం సర్పంచ్ వాడే రాము, ములకలపల్లి సర్పంచ్ కోర్సా చంద్రలేఖ, తాళ్లపాయి సర్పంచ్ గడ్డం సుజాత, మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి, చవిటిగూడెం సర్పంచ్ తానం పద్మ, కమలాపురం సర్పంచ్ వర్గాల రాధ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో అట్టహాసంగా రెండు వివాహ వేడుకలు..

నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు, బీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లి అక్టోబర్ 29(ప్రజా వీక్షణం):

సత్తుపల్లి పట్టణంలో అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా రెండు వివాహ వేడుకలు కనులపండువగా జరిగాయి. ఈ వేడుకలకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో విచ్చేసి నూతన వధూవరులను మనసారా ఆశీర్వదించారు.గురువారం నాడు జరిగిన తొలి వేడుకలో సంకురాత్రి దుర్గా ప్రసాద్ మరియు సునీత దంపతుల కుమార్తె చిరంజీవి శార్వాణి మరియు వరుడు పార్థసారథి ల వివాహం బంధుమిత్రుల సమక్షంలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకలో బీఆర్ఎస్ కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి, డాక్టర్ ప్రసాద్ రావు, కాసాని చంద్రమోహన్, మరియు గుడవర్తి వెంకటేశ్వరరావు పాల్గొని నూతన దంపతులకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, మరొక ప్రతిష్టాత్మక వివాహ వేడుక సత్తుపల్లిలోని రాణి సెలబ్రేషన్స్ వేదికగా అత్యంత వైభవంగా నిర్వహించబడింది. మల్కారం మాజీ సర్పంచ్ కొనుసోతు రూప్ సింగ్, సూర్యవేణి దంపతుల కుమార్తె డాక్టర్ నందిని మరియు వరుడు డాక్టర్ దినేష్ ల పరిశుద్ధ వివాహ వేడుక అట్టహాసంగా సాగింది. ఈ వేడుకలో బీఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం తో పాటు, కౌన్సిలర్ డాక్టర్ ఉదయ జ్యోతి, డాక్టర్ ప్రసాద్, అశ్వరావుపేట మండల నాయకులు కాసాని చంద్రమోహన్, యువజన నాయకులు కునసోతు నవీన్, బానోత్ రాంజి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి, వారి కాపుర జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకల సందర్భంగా సత్తుపల్లిలో పండుగ వాతావరణం నెలకొంది.





పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి



- ఈపీఎస్ కనీస పెన్షన్ రూ.9,000కు పెంచాలి

- అక్టోబర్ 30న హైదరాబాద్‌లో ధర్నా విజయవంతం చేయండి

- తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) పిలుపు

బాలానగర్ : అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

దేశవ్యాప్తంగా పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వాల పెన్షనర్ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) పిలుపునిచ్చింది. ఈపీఎస్ పెన్షనర్ల కనీస పెన్షన్‌ను పెంచడంతోపాటు కరువుభత్యం, ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసింది. ఈ డిమాండ్ల సాధన కోసం 2026 అక్టోబర్ 30వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని బర్కత్‌పురలో ఉన్న ఈపీఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించింది. పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరింది.

- ఎన్నికల హామీలను అమలు చేయాలి

2014 ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వస్తే ఈపీఎస్ కనీస పెన్షన్‌ను రూ.3,000కు పెంచడంతోపాటు కరువుభత్యం చెల్లిస్తామని బీజేపీ హామీ ఇచ్చిందని టాప్రా గుర్తుచేసింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని విమర్శించింది. పీఎఫ్ నిధులపై వచ్చే వడ్డీలో కేవలం 25 శాతం మాత్రమే పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్నారని, మిగిలిన నిధుల వివరాలను వెల్లడించకుండా పెన్షన్ పెంపునకు నిధుల కొరత ఉందని చెబుతున్నారని ఆరోపించింది. పెన్షనర్ల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శిస్తూ, ఈపీఎస్ పెన్షన్ విధానంలో సమూల మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేసింది.

- తెలంగాణ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు అనేక డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా తగిన స్పందన రావడం లేదని టాప్రా పేర్కొంది. వేతన సవరణ సంఘం (పీఆర్సీ) ప్రకటనపై స్పష్టత లేకపోవడం, పెండింగ్ కరువుభత్యం (డీఏ) బకాయిల చెల్లింపులో జాప్యం, ఆరోగ్య కార్డులకు సంబంధించిన సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాకపోవడం పెన్షనర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరింది.

- ఈపీఎస్-95 పథకంలో సమూల మార్పులు అవసరం

1995 నవంబర్ 16 నుంచి అమల్లోకి వచ్చిన ఉద్యోగుల పెన్షన్ పథకం (ఈపీఎస్-95) పెన్షనర్లకు తగిన ప్రయోజనాలు అందించడం లేదని టాప్రా పేర్కొంది. ఈ పథకాన్ని సమూలంగా సంస్కరించి, ఉద్యోగులకు మెరుగైన పెన్షన్ ప్రయోజనాలు కల్పించాలని కార్మిక సంఘాలు, ఉద్యోగులు చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నాయని తెలిపింది.
పెన్షన్‌ను మూడో ప్రయోజనంగా పరిగణించాలన్న డిమాండ్‌తోపాటు, గతంలో ఉన్న కొన్ని రాయితీలను తొలగించడం వల్ల పెన్షనర్లు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా 2014 సెప్టెంబర్ 1కి ముందు పదవీ విరమణ చేసిన కొందరు ఉద్యోగులు అధిక పెన్షన్ పొందే అర్హత విషయంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొంది. పెన్షనర్లకు న్యాయం జరిగేలా పథకంలో అవసరమైన మార్పులు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

- ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు.

పెన్షనర్ల సమస్యలు వ్యక్తిగత సమస్యలు మాత్రమే కాకుండా, లక్షలాది వృద్ధుల జీవన భద్రతకు సంబంధించిన అంశాలని టాప్రా స్పష్టం చేసింది. కనీస పెన్షన్ పెంపు, కరువుభత్యం చెల్లింపు, ఉచిత వైద్య సదుపాయాలు, పెండింగ్ బకాయిల విడుదల, పెన్షన్ పథకాల సంస్కరణ వంటి డిమాండ్ల సాధనకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చింది. అక్టోబర్ 30న ఉదయం 10 గంటలకు బర్కత్‌పురలోని ఈపీఎఫ్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాలో పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ హక్కుల సాధనకు ఉద్యమాన్ని బలోపేతం చేయాలని టాప్రా విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు: బి. లక్ష్మీనరసయ్య, ప్రధాన కార్యదర్శి: కె. శంకర్‌రావు,టాప్రా కూకట్‌పల్లి మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నియోజకవర్గం వార్డు సభ్యుల సంఘం అధ్యక్షులుగా గొంటి సంజీవ్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శిగా ధ్యావ ప్రళయ్ ల నియామకం

---నియామక పత్రాలు అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్

చొప్పదండి ని.వ గంగాధర మండలం అక్టోబర్ 29(ప్రజా వీక్షణం)

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గ వార్డ్ సబ్యుల సంఘం అధ్యక్షులుగా గొంటి సంజీవ్ కుమార్, గంగాధర మండల వార్డు సభ్యుల ప్రధాన కార్యదర్శిగా ధ్యావ ప్రళయ్ లను నియామకం చేస్తూ వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది జర్నలిస్ట్ అతికం రాజశేఖర్ గౌడ్ గంగాధర మండలంలోని మధురానగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉత్తర్వులు జారీ చేసి నియామకం పత్రాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది జర్నలిస్ట్ అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా వార్డు సభ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని వార్డు సభ్యుల సంఘం ఇచ్చే పిలుపులలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మూల కరుణాకర్ గౌడ్, మధురానగర్ గ్రామ సర్పంచ్ వేముల భాస్కర్, రాష్ట్ర అధికార ప్రతినిధి పబ్బ మహేష్ గౌడ్,ఉపసర్పంచ్ తూమ్ రాజు కుమార్, గంగాధర మండల వార్డు సభ్యుల అధ్యక్షులు మేడి సుమన్ గౌడ్ ,వార్డు సభ్యులు ఏడవెల్లి తిరుపతి రెడ్డి ,పెంచాల కవిత చందు ,పేరుక లక్ష్మీ నర్సయ్య, మహమ్మద్ హమీద్, నాయకులు గవాస్కర్, మహేష్ , వినయ్, కర్ణకర్, తదితరులు పాల్గొన్నారు.



GENERAL NEWS
30 శుక్రవారం అక్టోబర్ 2026
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక


డిప్పకాయలపాడులో వైభవంగా వైయస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గొడ్డటి నాగేశ్వరరావు కుమార్తె వివాహం

-నూతన వధూవరులను ఆశీర్వదించిన పోలవరం నియోజకవర్గ వైస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దంపతులు

-హాజరైన మాజీ ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి మరియు పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు

కొయ్యలగూడెం మండలం అక్టోబర్ 29(ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం డిప్పకాయలపాడు గ్రామంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గొడ్డటి నాగేశ్వరరావు ఇంట వివాహ వేడుక అత్యంత వైభవంగా, కోలాహలంగా జరిగింది. గొడ్డటి నాగేశ్వరరావు కుమార్తె వివాహం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ వేడుకకు స్థానిక ప్రజలు, బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు.ఈ వివాహ వేడుకకు పోలవరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) తెల్లం బాలరాజు మరియు వారి సతీమణి రాజలక్ష్మి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వేదిక వద్దకు చేరుకున్న మాజీ ఎమ్మెల్యే దంపతులకు గొడ్డటి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు.అనంతరం తెల్లం బాలరాజు దంపతులు నూతన వధూవరులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు. వారి జీవితం సుఖసంతోషాలతో, అన్యోన్యంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గొడ్డటి నాగేశ్వరరావు కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలో రాజకీయ ప్రముఖులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశాయి. ముఖ్యంగా పోలవరం మాజీ ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వీరితో పాటు పలువురు వైయస్సార్‌సీపీ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలు ఈ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు. వివాహ వేడుకకు విచ్చేసిన అతిథులందరికీ గొడ్డటి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు ఘనంగా ఆతిథ్యం ఇచ్చి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ వివాహ వేడుక డిప్పకాయలపాడులో పండుగ వాతావరణాన్ని తలపించింది.



పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు?

హుడా ట్రక్ పార్క్‌పై ఇప్పుడు డిమాండ్లు ఎందుకు?

- దయార్‌గూడ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ హామీ ఏమైంది? ప్రజా ఆస్తులు ప్రజల అవసరాలకే కేటాయించాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పి. నాగిరెడ్డి, మేకల రమేష్

బోయిన్ పల్లి; అక్టోబర్ 28 (ప్రజా వీక్షణం)

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కూకట్‌పల్లి అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. హుడా ట్రక్ పార్క్ స్థలంలో క్రికెట్ మైదానాలు, ఇండోర్ క్రీడా ప్రాంగణాలు, పార్కులు నిర్మించాలని ప్రస్తుతం డిమాండ్ చేస్తున్న ఎమ్మెల్యే.. పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు ఈ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని వారు ప్రశ్నించారు. హామీలు అమలు చేయకుండా ఇప్పుడు డిమాండ్లు చేయడమేంటి? కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి, కూకట్‌పల్లి డివిజన్ మాజీ అధ్యక్షుడు మేకల రమేష్ ఎమ్మెల్యే తీరుపై విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో గతంలో ఎందుకు నిర్లక్ష్యం వహించారని ప్రశ్నించారు. ముఖ్యంగా దయార్‌గూడలో దళితుల కోసం అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని గతంలో ఇచ్చిన హామీ ఏమైందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి డివిజన్‌లో క్రీడా మైదానాలు, పార్కుల అభివృద్ధికి సంబంధించి గతంలో తీసుకున్న చర్యలేమిటో ప్రజలకు వివరించాలని కోరారు. యువతకు క్రీడా



సదుపాయాలు కల్పించడం, స్థానిక ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై గత పదేళ్లలో ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. ఇప్పుడు ప్రజా అవసరాల గురించి మాట్లాడటం కంటే, గతంలో ఇచ్చిన హామీల అమలు వివరాలను వెల్లడించడం ముఖ్యమని వారు పేర్కొన్నారు.

– ప్రజా ఆస్తులు ప్రజల కోసమే వినియోగించాలిహుడా ట్రక్ పార్క్ స్థలాన్ని ప్రజా ప్రయోజనాలకే కేటాయించాలని డాక్టర్ పి. నాగిరెడ్డి, మేకల రమేష్ స్పష్టం చేశారు. ఆ స్థలంలో క్రీడా మైదానాలు, ఇండోర్ స్టేడియాలు, పార్కులు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు, స్థానిక ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా ఆస్తుల వినియోగంపై నిర్ణయాలు తీసుకునేటప్పుడు ప్రజల అవసరాలు, స్థానికుల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కూకట్‌పల్లి అభివృద్ధికి సంబంధించిన అంశాలను రాజకీయ విమర్శలకే పరిమితం చేయకుండా, స్పష్టమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకటనలు కాదు.. అభివృద్ధిపై స్పష్టమైన సమాధానాలు కావాలి కూకట్‌పల్లి ప్రజలకు కావాల్సింది రాజకీయ ప్రకటనలు కాదని, గతంలో ఇచ్చిన హామీల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై స్పష్టమైన వివరాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడే ప్రతి ప్రజాప్రతినిధి తన గత పనితీరుపై కూడా జవాబుదారీగా ఉండాలని పేర్కొన్నారు. హుడా ట్రక్ పార్క్ స్థలంలో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు, దయార్‌గూడ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ హామీపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా ఆస్తులు ప్రజలకే దక్కాలి.. ఇచ్చిన హామీలు అమలు కావాలి.. కూకట్‌పల్లి అభివృద్ధిపై మాటలు కాదు, చేతల్లో ఫలితాలు కనిపించాలి అని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.

తాడేపల్లిగూడెం పట్టణంలో మూడు పోలింగ్ స్టేషన్లలో మార్పులు

తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురణ

తాడేపల్లిగూడెం, అక్టోబరు 29 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పురపాలక సంఘ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రచురించామని మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు గురువారం తెలిపారు. జాబితాలో మూడు పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మార్పులు చేశామని చెప్పారు. మార్పులు చేసిన కేంద్రాల వివరాలు ఇలా ఉన్నాయి.టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన 29/1, 29/2 పోలింగ్ కేంద్రాలను ఏపీ ఎస్ఎస్ఎస్ఆర్ పాఠశాలకు మార్చామని తెలిపారు. ఏపీఎస్ఎస్-ఎస్ఆర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 31/1, 31/2 పోలింగ్ కేంద్రాలనుసుబ్బారావుపేట ఉన్నత పాఠశాలకు, 3/2 పోలింగ్ కేంద్రాన్ని పదో వార్డు సచివాలయం నుంచి ఈలి ఆంజనేయులు సంజీవ్‌నగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మార్చామని తెలిపారు. ఈ తుది పోలింగ్ కేంద్రాల జాబితాను పురపాలక సంఘ కార్యాలయంలో ప్రదర్శించినట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ డి. భవానీబాబు, మున్సిపల్ మేనేజర్ పి. ప్రసాదరావు, టౌన్ ప్లానింగ్ అధికారి వి. జగదీశ్వరరావు, స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు మేనేజర్ ఎం. నాగరాజు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.



డబ్బుకు, మద్యానికి లొంగకండి.. నిజాయితీని గెలిపించండి!



- జంగారెడ్డిగూడెం 29వ వార్డులో జోరుగా సాగుతున్న ఎన్నికల ప్రచారం

- మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి కణితి నీలిమ, 29వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఎస్.కె. సుభాషిణిల ఇంటింటి ప్రచారం

- 'ఏనుగు' గుర్తుకు, 'కప్పు - సాసర్' గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి

జంగారెడ్డిగూడెం; అక్టోబర్ 29:(ప్రజా వీక్షణం)

జంగారెడ్డిగూడెం మున్సిపల్ ఎన్నికల పోరు రంజుగా మారుతోంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు హోరాహోరీగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జంగారెడ్డిగూడెంలోని 29వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి ఎస్.కె. సుభాషిణి, బీఎస్పీ (బి ఎస్ పి) నాయకులు కలిసి ఉత్సాహంగా డోర్ టూ డోర్ (ఇంటింటి) క్యాంపెయిన్ నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ, తమ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి ఎస్.కె. సుభాషిణి మాట్లాడుతూ..



తాను ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ, పేద, మధ్యతరగతి ప్రజలకు, కార్మికులకు, కష్టజీవులకు అండగా నిలుస్తున్నానని స్పష్టం చేశారు. కేవలం ఎన్నికల సమయంలో వచ్చే నాయకుల్లా కాకుండా, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కార్మిక, ఉద్యోగ సంఘాల్లో కష్టపడి పనిచేస్తున్న తమను వార్డు ప్రజలు ఆదరించాలని కోరారు. తమ సుదీర్ఘ ప్రజా సేవను గుర్తించి ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచారంలో భాగంగా బీఎస్పీ పార్టీ మరియు స్వతంత్ర అభ్యర్థుల ఎన్నికల గుర్తులను ఓటర్లకు వివరిస్తూ కరపత్రాలు పంచారు:అలాగే బీఎస్పీ పార్టీ తరఫున మున్సిపల్ చైర్ పర్సన్ స్థానానికి పోటీ చేస్తున్న కణితి నీలిమ కి కేటాయించిన 'ఏనుగు' గుర్తుకు ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు.అంతేకాకుండా 29వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన ఎస్.కె. సుభాషిణి కి కేటాయించిన 'కప్పు – సాసర్' గుర్తుకు ప్రతి ఒక్కరూ ఓటు వేసి అత్యధిక మెజార్టీ అందించాలని అభ్యర్థించారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుభాషిణి ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ఎన్నికల్లో డబ్బు, మద్యం ఏ స్థాయిలో ప్రభావం చూపుతున్నాయో, దానివల్ల ప్రజాస్వామ్యం ఎంతగా దిగజారిపోతుందో ప్రజలందరూ గమనించాలని కోరారు. డబ్బుకు, వివిధ రూపాల్లో నాయకులు ఇస్సే ప్రలోభాలకు ఓటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగరాదని, ఓటు అనేది ఎంతో పవిత్రమైనదని హితవు పలికారు.గతంలో వైసిపి,కూటమి పార్టీల పాలనను ప్రజలు కళ్లారా చూశారని, ఆ ప్రభుత్వాలు ప్రజల కోసం ఏం చేశాయనేది అందరికీ తెలుసని గుర్తుచేశారు. ఎన్నికలు రాగానే మళ్లీ ఓట్ల కోసం తిరుగుతున్నారే తప్ప, ప్రజలకు న్యాయం చేయాలనే నిజమైన ఉద్దేశం ఏ పార్టీలోనూ కనిపించడం లేదని ఆమె విమర్శించారు."మనం రాబోయే ఐదు సంవత్సరాల పాటు ఎలాంటి అభివృద్ధి సాధించాలి, మన ప్రాంతాన్ని ఎలా కాపాడుకోవాలి అనేది నేడు మనం తీసుకునే ఒక్క నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి, మరోసారి మోసపోకుండా, నిజాన్ని గెలిపించడానికి పేదల కోసం నిరంతరం పనిచేసే వారికి ఓటేసి గెలిపించండి" అని సుభాషిణి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా ఇంచార్జ్ కలపాల రాజ్ కుమార్, చుట్టి ఈశ్వర్, పోలవరం నియోజకవర్గ టౌన్ ఇంచార్జ్ కణితి రమేష్, బోసు, జ్యోతి తదితరులు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఓటర్లను కలుస్తూ జోరుగా ప్రచారం నిర్వహించారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

30 శుక్రవారం అక్టోబర్ 2026

www.prajaveekshanam.in

జడ్పీ పీఠం రేసులో దూసుకెళ్తున్న చింతమనేని నవ్యమ్మ!



- కుక్కునూరు కూటమి అభ్యర్థులతో సమావేశమై ప్రత్యేక మద్దతు కోరిన నవ్యమ్మ

- ఉత్కంఠ రేపుతున్న ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం పోరు

కుక్కునూరు, అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా రాజకీయాల్లో ప్రస్తుతం ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. జిల్లా పరిషత్ (జడ్పీటీసీ) పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కూటమి పార్టీలు పావులు కదుపుతుండగా, దెందులూరు నియోజకవర్గంలో కీలక రాజకీయ కుటుంబం నుండి వచ్చిన యువ నాయకురాలు, పెదవేగి మండల జడ్పీటీసీ సభ్యురాలు చింతమనేని నవ్యమ్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమె ప్రస్తుతం ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి రేసులో ముందుండటంతో, జిల్లా వ్యాప్తంగా ఈ అంశంపై సర్వత్రా చర్చనీయాంశమైంది.

ఈ నేపథ్యంలో, రాజకీయ వ్యూహాల్లో భాగంగా కుక్కునూరు మండలంలో నవ్యమ్మ పర్యటించారు. కూటమి శ్రేణులతో మమేకమయ్యేందుకు ఆమె ప్రత్యేకంగా విచ్చేయడం స్థానిక రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

ఘన స్వాగతం పలికిన కూటమి శ్రేణులు:

కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు) ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమం ఎంతో ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది. కుక్కునూరు మండల కూటమి తరపున జడ్పీటీసీ బరిలో నిలిచిన అభ్యర్థి బొంతు కోమలాదేవి స్వయంగా నవ్యమ్మను కలిసి, పుష్పగుచ్ఛం (బొకే) అందజేసి సాదర స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కేవలం పరిచయ కార్యక్రమమే కాకుండా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు.

అభ్యర్థులతో ముఖాముఖి -- ఆప్యాయ పలకరింపులు :

కుక్కునూరు మండలంలోని ప్రతిష్టాత్మక స్థానాలైన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులతో నవ్యమ్మ వ్యక్తిగతంగా సమావేశమయ్యారు. వారందరితో ఆప్యాయంగా పరిచయం చేసుకుంటూ, స్థానిక సమస్యలు, ఎన్నికల ప్రచార సరళిపై ఆరా తీశారు. కూటమి అభ్యర్థుల విజయం కోసం క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు ఏ విధంగా శ్రమించాలనే దానిపై దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.

చైర్మన్ పీఠం కోసం మద్దతు అభ్యర్థన:

ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి తాను పోటీపడుతున్న నేపథ్యంలో, కుక్కునూరు మండల కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తనకు ఏకగ్రీవంగా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని నవ్యమ్మ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కూటమి ప్రభుత్వాన్ని మరింత పటిష్టం చేసే దిశగా, జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకోవడంలో అందరి సహకారం ఎంతో కీలకమని ఆమె నొక్కి చెప్పారు. నవ్యమ్మ అభ్యర్థనకు కుక్కునూరు కూటమి నాయకులు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

పాల్గొన్న ప్రముఖులు :

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు)తో పాటు కుక్కునూరు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, జడ్పీటీసీ అభ్యర్థి బొంతు కోమలాదేవి, వివిధ స్థానాలకు పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కూటమి విజయమే ధ్యేయంగా కదలిన సైన్యం..

-తిరుమలదేవీపేట ఎంపీటీసీ-1 అభ్యర్థి గా బరిలో దిగిన లితోటలిలక్ష్మి నారాయణబిగడప గడప ఎన్నికల ప్రచారం!

-కూటమి సంయుక్త అభ్యర్థి తోట లక్ష్మీనారాయణ విజయమే లక్ష్యంగా కదం తొక్కుతున్న కూటమి శ్రేణులు

తిరుమలదేవిపేట అక్టోబర్ 29(ప్రజా వీక్షణం)

గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రపథంలో నిలపాలనే సంకల్పంతో ప్రచారంలో దూసుకుపోతున్న తిరుమలదేవీపేట ఎంపీటీసీ మొదటి అభ్యర్థి గా తోట లక్ష్మి నారాయణ అలాగే తిరుమలదేవీపేట గ్రామపంచాయతీ రాజకీయ వేదికపై ప్రస్తుతం ఎక్కడ చూసినా ఎం.పి.టి.సి.-మొదటి స్థానపు ఎన్నికల ప్రచారమే ప్రధాన చర్చనీయాంశంగా మారింది. గ్రామ సర్వముఖ అభివృద్ధిని కాంక్షిస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు వస్తున్న సమర్థుడైన నాయకుడిని గెలిపించేందుకు గ్రామ ప్రజలు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి సంయుక్త అభ్యర్థిగా బరిలో నిలిచిన ప్రజానేత తోట లక్ష్మీనారాయణ కి మద్దతుగా జరుగుతున్న ప్రచారం తారాస్థాయికి చేరింది. గ్రామంలోని ప్రతి గడపకూ కూటమి నాయకులు విస్తృతంగా తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన నాయకులు జట్లా సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరేశలింగం తదితర ముఖ్య నాయకులు ఉత్సాహంగా పాల్గొని, కూటమి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. వీరందరి నేతృత్వంలో సాగుతున్న ప్రచారానికి గ్రామ ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. తోట లక్ష్మీనారాయణ ప్రచార ప్రధానాంశాల ప్రకారం తిరుమలదేవీపేటను రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి మౌలిక వసతుల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా, కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ, కష్టసుఖాల్లో స్పందించే మంచి మనసున్న వ్యక్తిగా ఆయన ప్రజల్లో గుర్తింపు పొందారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు అందరూ ఐక్యంగా ఉంటూ, సైనికులా పనిచేస్తూ విజయం కోసం శ్రమిస్తున్నారు.

అలాగే తిరుమలదేవీపేట గ్రామపంచాయతీలోని ప్రతి ఒక్క ఓటర్ దేవుళ్లకు కూటమి నాయకులు విజ్ఞప్తి చేస్తూ, మన గ్రామ భవిష్యత్తును మార్చే అత్యంత కీలకమైన ఘట్టం మన ముందుకు వచ్చిందని, రాబోయే నవంబర్ 5, 2026 వ తేదీన జరగనున్న పోలింగ్‌లో మీ హక్కును నిర్లక్ష్యం చేయకుండా మన గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నా, సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేరాలన్నా మన ఎం.పి.టి.సి.-1 కూటమి సంయుక్త అభ్యర్థి అయిన తోట లక్ష్మీనారాయణని గెలిపించాలని కోరారు. బ్యాలెట్ పేపర్‌పై స్పష్టంగా కనిపించే 'సైకిల్' గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి, తోట లక్ష్మీనారాయణని అత్యధిక మరియు తిరుగులేని భారీ మెజారిటీతో గెలిపించి, తిరుమలదేవీపేట చరిత్రలో సరికొత్త విజయాన్ని నమోదు చేయాలని కూటమి నాయకులు సవినయంగా కోరుకుంటున్నారు.



కుక్కునూరు ఎంపీటీసీ -1 రాజకీయం రసవత్తరం..

ప్రచారంలో హోరాహోరీగా తలపడుతున్న ప్రధాన అభ్యర్థులు!



-గత అనుభవమే శ్రీరామరక్ష అంటున్న వైఎస్సార్సీపీ అభ్యర్థి రావు వినోద్.. ఇంటింటి ప్రచారంతో దూకుడు!

-కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలే అస్త్రంగా టీడీపీ అభ్యర్థి పిచ్చుక రాజు ముమ్మర ప్రచారం!

-కుక్కునూరు-1లో హోరాహోరీ పోరు.. ప్రశాంత వాతావరణంలో ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్న అభ్యర్థులు!

కుక్కునూరు, అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం):

కుక్కునూరు మండలంలో రాజకీయ వాతావరణం మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం (ఎంపీటీసీ - 1) స్థానానికి జరుగుతున్న ఉపఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరింది. ప్రధాన రాజకీయ పార్టీలైన వైఎస్సార్సీపీ, తెలుగుదేశం (కూటమి) అభ్యర్థులు తమ గెలుపే లక్ష్యంగా ప్రచారంలో జోరు పెంచారు. ఎండను సైతం లెక్కచేయకుండా గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ, ఓటర్లను ఆకట్టుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. గత పాలనే అర్హతగా వైఎస్సార్సీపీ అభ్యర్థి రావు వినోద్ ప్రచారం

వైఎస్సార్సీపీ తరఫున ఎంపీటీసీ -1 బరిలో నిలిచిన యువ నాయకుడు రావు వినోద్ తన ప్రచారంలో దూసుకుపోతున్నారు.అలాగే గతంలో తాను మాజీ సర్పంచ్‌గా సేవలందించిన కాలంలో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి వివరిస్తున్నారు.ప్రజలకు కష్టకాలంలో అండగా నిలిచానని, తనకు మరో అవకాశం కల్పిస్తే స్థానిక సమస్యలను మరింత వేగంగా పరిష్కరించి, కుక్కునూరు-1 నియోజకవర్గాన్ని అన్ని విధాలా



అభివృద్ధి చేస్తానని ఆయన ఓటర్లకు భరోసా ఇస్తున్నారు.సంక్షేమ పథకాలు, అభివృద్ధి అజెండాతో టీడీపీ అభ్యర్థి పిచ్చుక రాజు దూకుడు మరోవైపు తెలుగుదేశం పార్టీ (కూటమి) అభ్యర్థిగా బరిలో దిగిన పిచ్చుక రాజు కూడా ప్రచారంలో ఎక్కడా వెనకడుగు వేయడం లేదు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు కూలంకషంగా వివరిస్తున్నారు.ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి అర్హులైన పేదవాడికి అందాలంటే, స్థానికంగా కూటమి అభ్యర్థిని గెలిపించడం ఎంతైనా అవసరమని ఆయన ఓటర్లను కోరుతున్నారు. ప్రజల సమస్యలను ఓపికగా వింటూ, పరిష్కారానికి హామీ ఇస్తున్నారు. ఇంటింటి ప్రచారంతో ఉత్కంఠగా మారుతున్న పోరు

ఇరువురు ప్రధాన అభ్యర్థులు కేవలం బహిరంగ ప్రచారానికే పరిమితం కాకుండా నేరుగా ఇంటింటి ప్రచారం పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రతి ఇంటి గుమ్మాన్ని తట్టి, ఓటర్లను వ్యక్తిగతంగా కలుసుకుంటూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల గురించిన చర్చలే జోరుగా సాగుతుండటంతో రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది.ప్రశాంత వాతావరణంలో ఎన్నికల యంత్రాంగం పర్యవేక్షణ: ఎన్నికల ప్రచారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగుతోంది. స్థానిక ఎన్నికల అధికారులు, పోలీసు యంత్రాంగం పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఓటర్లు ఎలాంటి భయాలకు తావులేకుండా, నిర్భయంగా మరియు స్వేచ్ఛగా తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.



గుజరాత్ లో జరిగే రాష్ట్రీయ ఏక్తా దివస్ ఉత్సవ్ కు కరీంనగర్ బృందం

కరీంనగర్ అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

అక్టోబర్ 31న గుజరాత్ రాష్ట్రం లోని కెవాడియా (ఎక్తానగర్) లో జరిగే రాష్ట్రీయ ఏక్తా దివస్ ఉత్సవ్ కు కరీంనగర్ నుంచి జిల్లా యంత్రాంగం ద్వారా విశిష్ట రంగాల ప్రముఖులను ఎంపిక చేసింది. ఇందులో పెండ్యాల కేశవరెడ్డి, అన్నవరం దేవేందర్, ఏ. కిరణ్ కుమార్, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గోగుల ప్రసాద్, అకెనపల్లి నాగరాజు,చీటీ అజిత్ కుమార్, కాకుల మారి ప్రసూన్ రావు (విజయ్), కొండపల్లి ప్రభాకర్ రెడ్డి లు ఉన్నారు. వీరంతా ఈరోజు గురువారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి అడిషనల్ డిసిపి పి. వెంకట రమణ ఆధ్వర్యంలో ప్రయాణమయ్యారు. శుక్రవారం ఉదయం గుజరాత్ లోని ఏక్తా నగర్ కు చేరి శనివారం రోజు భారత ప్రధాని నరేంద్ర మోది ముఖ్య అతిథిగా హాజరయ్యే ఉత్సవంలో ప్రత్యేక ఆహ్వానితులుగా వీరు పాల్గొంటారు. అక్టోబర్ 31 న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి విశిష్ట రంగాల్లోని వ్యక్తులను గుజరాత్ కు ఆహ్వానించారు.

GENERAL NEWS
30 శుక్రవారం అక్టోబం 2026
12
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

జీలుగుమిల్లిలో జై కూటమి నినాదాలు..

ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో హోరెత్తిన ఎన్నికల ప్రచారం!

-జెడ్పీటీసీ అభ్యర్థి కుంజా నాగమణి, ఎంపీటీసీ అభ్యర్థి కారం సుజాతల గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం

-కాపుల బజారులో ప్రతి ఇంటి గడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

- గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఉద్ఘాటన

జీలుగుమిల్లి మండలం అక్టోబర్ 29(ప్రజా వీక్షణం)

స్థానిక సంస్థల ఎన్నికల సమరం మరింత వేగంగా మారిన వేళ, పోలవరం నియోజకవర్గంలో కూటమి శ్రేణులు సరికొత్త జోరుతో ముందుకు వెళ్తున్నాయి. గురువారం సాయంత్రం జీలుగుమిల్లి మండల కేంద్రంలోని కాపుల బజారులో పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఉత్సాహంగా పర్యటించారు. కూటమి పార్టీల తరఫున జెడ్పీటీసీ స్థానానికి పోటీ పడుతున్న కుంజా నాగమణి, ఎంపీటీసీ స్థానానికి పోటీ చేస్తున్న కారం సుజాతలను భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరుతూ ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలరాజు స్థానికులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ఎజెండాగా పాలన సాగుతోందని గుర్తుచేశారు. ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

స్థానిక సంస్థల్లో విజయం.. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి బాట

గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బలపడుతుందని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కూటమి అభ్యర్థులు గెలిస్తేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ పథకాలు, అభివృద్ధి నిధులు మరింత వేగంగా క్షేత్రస్థాయికి చేరుకుంటాయని, ప్రతీ గ్రామం అభివృద్ధితో కళకళలాడుతుందని భరోసానిచ్చారు.

ఓటర్ల నుంచి అపూర్వ స్పందన

ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఇంటింటి ప్రచారానికి స్థానికుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మహిళలు, యువకులు, పెద్దలు ఆప్యాయంగా పలకరిస్తూ అభ్యర్థుల విజయానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు నాయకులు ఇంటింటికీ తిరుగుతుండటంతో జీలుగుమిల్లిలో పండగ వాతావరణం నెలకొంది.

పాల్గొన్న ప్రముఖ కూటమి నాయకులు

ఈ కార్యక్రమంలో కూటమి బలమైన నాయకత్వ బృందం కదిలివచ్చింది. నాయకులు గడ్డమనగు రవికుమార్, పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, రూపా సత్యనారాయణ, ఉండవల్లి కిరణ్, పేరాబత్తుల ధనుంజయ, గారపాటి సత్యనారాయణ, మొడియం వెంకట కృష్ణ, కూరం వెంకటేష్, చిర్రి నాగరాజు, చిర్రి శ్రీను, శేఖముడి సాయి, కోలా మధు, ఉలవల శివ, నరేంద్ర, శేఖర్, నారాయణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.



ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ ను కలిసి వినతి పత్రం

ప్రజా వీక్షణం), గోదావరిఖని:

ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపల్లి సతీష్... రామగుండం నియోజకవర్గంలో ఎస్సీ బాలికల హాస్టల్ ను ప్రారంభించినందుకు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్, మేయర్ మహంకాళి స్వామి కు కృతజ్ఞతలు తెలిపి రామగుండం కార్పొరేషన్ లో నెలకొల్పే ఇంటిగ్రేషన్ స్కూల్ ను త్వరగా నిర్మించాలని అందరు విద్యార్థులు తల్లిదండ్రులు వేచి చూస్తున్నారని రామగుండం నియోజవర్గంలో నిరుపేద దళిత కుటుంబాలకు ఇళ్ల స్థలాలు అందించి ప్రభుత్వ పరంగా ఇల్లు నిర్మించి ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు అందించాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపెల్లి సతీష్ రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ కి వినతి పత్రం అందించారు



చెప్పాం. చేస్తున్నాం. చేస్తాం.

సూపర్ సిక్స్ హామీల అమలులో ఎన్డీయే ప్రభుత్వానిది విశ్వసనీయ పాలన -- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనే కూటమి లక్ష్యం.. రాష్ట్ర ప్రగతికి రాజకీయ స్థిరత్వం ఎంతో అవసరం

నందిగామ అక్టోబర్ 29 (ప్రజా వీక్షణం)

నందిగామ: ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల అమలు, మెగా డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం సహా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని, రాబోయే రోజుల్లోనూ సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యతనిస్తుందని ఆమె పేర్కొన్నారు.నందిగామలోని తన కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పొరుగండి నరసింహారావు, అనాసాగరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కొట్టే శివరామకృష్ణ (బద్రి) గారితో కలిసి నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం అవసరంరాష్ట్రంలో నిరంతర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, పారదర్శక పాలన సాధ్యం కావాలంటే సుస్థిరమైన ప్రభుత్వం అవసరమని సౌమ్య గారు పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకాలు లేకుండా, దీర్ఘకాలిక ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడానికి రాజకీయ స్థిరత్వం దోహదపడుతుందని వివరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు.అభివృద్ధికి ఎన్డీయే.. విధ్వంసానికి వైసీపీ పాలన.రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, ప్రజాసేవకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న విధ్వంసకర విధానాల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తూ, తిరిగి అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తూ, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.యువతకు.. విద్యావంతులకు ప్రోత్సాహంరాజకీయాల్లో యువత, విద్యావంతులు, ప్రజాసేవ పట్ల అంకితభావం కలిగిన వ్యక్తులకు అవకాశాలు కల్పించడం ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నామని సౌమ్య పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. నిజాయితీ, బాధ్యత, ప్రజల పట్ల నిబద్ధత కలిగిన నాయకత్వం స్థానిక అభివృద్ధికి బలమైన పునాది అవుతుందని వివరించారు.ట్రిపుల్ ఇంజిన్ పాలనతో వేగవంతమైన అభివృద్ధికేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం, స్థానిక సంస్థల మధ్య సమన్వయం ఉంటే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు సకాలంలో అందించవచ్చని తెలిపారు. ఈ సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే కూటమి లక్ష్యమని స్పష్టం చేశారు.తుఫాను ముప్పుపై ముందస్తు అప్రమత్తతతుఫాను ముప్పును ఎదుర్కొనే విషయంలో ప్రభుత్వం ముందస్తు సన్నద్ధతకు, నిరంతర పర్యవేక్షణకు ప్రాధాన్యతనిస్తోందని సౌమ్య గారు పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగాలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించడం, అవసరమైన సహాయక చర్యలు చేపట్టడం, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి చర్యల ద్వారా ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రాణనష్టం, ఆస్తినష్టం తగ్గించేందుకు అందుబాటులో ఉన్న యంత్రాంగాన్ని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.ప్రజల విశ్వాసమే కూటమి ప్రభుత్వానికి బలం.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడం, సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడం తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నందిగామ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.చెప్పాం.చేస్తున్నాం.చేస్తాం. ప్రజలకు ఇచ్చిన మాటే మా బాధ్యత. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుంది.అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు పేర్కొన్నారు.

కోటనాగవరం, బుట్టాయిగూడెం, గణపవరం, దొరమామిడి గ్రామాల్లో హోరాహోరీగా కూటమి ఎన్నికల ప్రచారం!





- "స్థానిక అభివృద్ధికి ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ అత్యవసరం"

- బీజేపీ రాష్ట్ర ఎస్టీ మోర్చా కార్యదర్శి వంకా కాంచనమాల పిలుపు

పోలవరం నియోజకవర్గం, బుట్టాయిగూడెం:అక్టోబర్ 29(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం పరిధిలోని బుట్టాయిగూడెం మండలంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం మరింత వేగంగా ముందుకు వెళ్తుంది. ఇందులో భాగంగా బుట్టాయిగూడెం మండలంలోని కోటనాగవరం, బుట్టాయిగూడెం, గణపవరం, దొరమామిడి పంచాయితీలలోని పలు గ్రామాల్లో కూటమి (భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ) నాయకులు, అభ్యర్థులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గ్రామాల్లోని ప్రతి గడపకూ తిరుగుతూ కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ ఫలాలు ప్రతి పేదవాడికి అందాలంటే, స్థానిక సంస్థల్లోనూ కూటమి జెండా ఎగరాలని స్పష్టం చేశారు.కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలతో పాటు స్థానిక సంస్థల్లోనూ ఒకే రకమైన అనుకూల పాలన ఉంటేనే నియోజకవర్గ అభివృద్ధి వేగవంతం అవుతుందని, అందుకోసం ఓటర్లందరూ "ట్రిపుల్ ఇంజిన్ సర్కార్" ను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా ప్రజల నుండి వస్తున్న అపూర్వ స్పందన చూస్తుంటే కూటమి అభ్యర్థుల విజయం లాంఛనమేనని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, రాష్ట్రంలో జరుగుతున్న సుపరిపాలనకు అండగా నిలవాలని కోరారు."ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, గ్రామాల సర్వముఖాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటు ద్వారా మద్దతు తెలపాలని కోరుకుంటున్నాము." ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన వివిధ అధ్యక్షులు, స్థానిక నాయకులు,

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com